అలుగురాజు

ప్రథమ భాగము

కవిబ్రహ్మ

ఏటుకూరి వేంకటనరసయ్య

ప్రకాశకులు

ది మోడర్న పబ్లిషర్సు

తెనాలి

హక్కులు
గ్రంథకర్తవి

*

సర్వస్వామ్య
సంరక్షితము

*

జానకీరాం ప్రెస్
తెనాలి

*

ప్రతులు
౧౦౦౦

*

మూల్యము
౧ ౮ ౦

తొల్లి సడల్ప కిప్పటి విధుల్ నిరసింపక ప్రాంత క్రొత్తలం
దుల్లముసేర్చి దేశికవితోచిత మార్గముల౯ గమించు మా
కొల్లని దేమికద్దు ? వివిధోజ్జ్వల కావ్యకథార్థయుక్తులం
దల్లరిపాలుగాని కవితాసన మానెద మెల్లవేళల౯ .

ఇది యొక మహావాక్యము. దీని కిప్పుడే సమగ్రవ్యాఖ్య చేయ వీలుపడదు. మా రచింపఁ బూనిన భాగము లన్నియు నొడ్డెక్కిన పిదప దీని యానుపానులు మూల ముట్టుగఁ ద్రవ్వఁ గలము.

ప్రతిభాగమునకుఁ బరిచయవాక్యము లవసర మగుటచే నిందొకటి రెండుమాటలు లుగ్గడింపక తప్పినది గాదు. ఈ వీరభారత మంతయు నైదు మహాఖండములుగా వ్రాయఁబూనితిమి. ఇప్పటికి దీనిలో నాల్గుభాగములు మాత్రము పూర్తి యయినవి. అయిన వానిలో నొక యలరాజు మాత్రము ప్రకటితము గాలేదు.

ప్రతి మహాఖండమునకు రెండేసి భాగములుండును. ఈ క్రమమున నీ గ్రంథ మంతయుఁ బది భాగములుగా విభక్త మగును. తన్నామానుక్రమ మీవిధముగ విభజించితిమి. అలుగురాజు, అన్న పెద్దన్న, బ్రహ్మనాయఁడు, నాయకురాలు, మగువమాంచాల (బాలచంద్రుఁడు) అలరాజు, కన్నమదాసు, యుద్ధఖండము. బ్రహ్మగీత (చాపకూటి సిద్ధాంతము) వీరపూజ.

మఱొకమాట : పూజ్యశ్రీ మేకా కన్నయ్య చౌదరిగారీ వీరభారతము నందుఁ దొలిపూజ లందికొనిరి. వారి సాహిత్య సౌహిత్యము లమరము లజరము లగుఁగాక. ఈ మహాగ్రంథ రచనకుఁ బురికొల్పి మా యుద్యమమునకు జవము, జీవము గల్పించిన సోదరాంధ్రుల నెల్లపుడుపచరింతుము.

గ్రంథకర్త.

కథాప్రవేశము

౧౧వ శతాబ్దమునకు లోవయినమే చోడులు చందవోలు రాజధానిగా వెలనాటి పరగణా నేలుచుండిరి. వారిలోఁ గులోత్తుంగ రాజేంద్రచోడుఁడు మీను మిగిలినవాఁడు. వీని కడ నందూరి గొమ్మన ప్రధానామాత్యుఁడుగా నుండెను. ఈ రాజు కడచన్న పిదప నితని కొడుకగు రెండవ గొంకఁడు పట్టాభిషిక్తుఁ డయ్యెను. ఈతని కాలమునను గొమ్మనయే సచివశేఖరుఁడయి కార్యఖడ్గముల కెంతయుఁ జాలినవాఁ డనిపించుకొనెను. వీని సాచివ్యము వెలనాటి చోడునకు నుత్తరార్థమున రెండవ గొంకనికిఁ బూర్వార్థమున స్థిరపడి యుండ వచ్చును. ఈ గొంకనికే సింహళ దేశస్థులు ధవళ శంఖములు కానుకపెట్టి వెలనాట ముత్యాల వ్యాపారము సాగించుకొనిరని ప్రతీతి కలదు. అందుచే నితనికి ధవళశంఖ మహారాజని నామాంతరము సైతము స్థిరపడి పోయినది ఇతఁడు బౌద్ధ మతావలంబి.

ఇదే సమయమున నుత్తరదేశమునకు మహమ్మదీయుల పోటెక్కువై పెక్కురు వలస వోసాగిరి. వారిలో హైహయ వంశజుఁడును దురదృష్టవంతుఁడు నైన మన యలుగురాజొకఁడు. వీని కులమంత్రి యగు రేచర్ల దొడ్డనాయఁడు రాజానుమతి వడసి సుభిక్షములగు దేశము లరయుటకై బయలుదేరి కొంతకాలమున కాంధ్రదేశము సొచ్చెను. ఇచట బౌద్ధులకు వైదికులకు నెడతెగని మతవైషమ్యము లేర్పడి యుండెను. ఈరెండు తెగలన్నిటికిఁ గేంద్రము మరావతీనగరము.

ఆ సేనాపతిని బౌద్ధనాయకుఁ డమరావతిలోఁ బీటవెట్టెను. ఆంధ్రరాజ్యపరుఁడైన పృథుశర్మతో మైత్రి నెఱపెను. ఇన్నిటికి బౌద్ధమత విధ్వంసన మా శర్మ గోరెను. అలుగురాజున కాంధ్ర దేశాధిపత్య మయ్యమాత్యుఁ డభిలషించెను. అందుచే నుభయుల విషయమునఁ జేతులు గలిపి పాటుపడఁజొచ్చిరి.

ప్రథమఖండము

నాఁడు బుద్ధజయంతి. ఇందులకుఁగా సనదవోలు నుండి బౌద్ధపదాచార్యుఁ డమరావతి కేతెంచెను. వీని రక్షణార్థము కొందరా జనుచరులఁ బంచెను. వారిటకు వచ్చినదాది శర్మ కట్టలుపు లోఁగి లంచగొండులై బౌద్ధగురుని దెగటార్చుటకు వేసకమున్నఁ గృష్ణాతటమున ననువు గాచిరి. ఈ కుట్ర దెలిసి బౌద్ధగురుఁ డిటు రాక తక్కెను. ఈ చిత్రవధ కన్నులారఁ జూచుటకుఁ బృథుశర్మ బౌద్ధవాటి కెడగా శివనందుల గద్దె దాపున కేతెంచెను. లోఁగడ యేర్పాటు ప్రకారము దొంగనాయకుఁడును సంకేతస్థానమున కేతెంచెను. కాని యీ నరక మతని కేమాత్రము దెలియదు.

ఇంతలో దగ్గఱకు వచ్చిన యొక యొకఁడు పొంచిన వారప్పుడఁ బారసిల్లెను. అంతలోఁ డదాఁటున దానిపై కడరించిన బాణ మొందు గతితప్పి పృథుశర్మకుఁ దగిలెను. అచటన నిలిచి యీ తతంగ మంతయుఁ దిలకించు దొంగన విభ్రాంతి పడి తోడనే వారి నిర్వుర నుద్ధరించి శర్మను దేర్చి తెలవాఱక మున్నె యొక జీర్ణదేవాలయమునకుఁ జేర్చెను.

ద్వితీయఖండము

ఆ ఘాతుకులు తమ్ముఁ బృథుశర్మ మోసగించెనని [illegible] చెప్పఁగ బౌద్ధులంగలిసి వాని బాహువులడఁచి గాయ పఱచిరి. ఈ దౌష్ట్యమునకుఁ దాళలేక శర్మ దొడ్డనాఁడునితోఁ గూడి పాలమాచాపురి కరిగెను.

తదాది నిచటఁ గలఁత రేఁగెను. బుద్ధజయంతినాఁడు బాపనులఁ బట్టపగ్గములు లేకుండెను. అందుచే బౌద్ధగురుఁడు భయపడి గొంకరాజుద్వారా చందవోలునుండి మాష్టుల రప్పించెను.

ఇట్లుండ నొకనాఁ డేటిరేవు కడ బ్రాహ్మణభిక్షుకులకు వాఁకలహ మారంభ మయ్యెను. ఈ మూలమునఁ గళ్యాణపుర శైవజనుల మతదౌష్ట్యము లొక్కెత్తున బయలుపడినవి. ఇదంతయు గమనించు మాష్టులు భిక్షుకునకండయై భూసురుని దంగఁగొట్టిరి. అంతఁ బోక తమ పెంపుడు పిచుకల నెగయ విడిచి బ్రాహ్మణుల ఫాలతల గంధాక్షతల ముకుడొప్పులఁ బొడిపించి మున్ను బౌద్ధులఁ బఱచినపాట్లకుఁ బ్రత్యామ్నాయ మొనరింప సాగిరి.

తృతీయఖండము

పృథుశర్మ ప్రేరణమున నలుగురాజు చేదిదేశము నీడి యాంధ్రభూమికిఁ బయన మయ్యెను. తాను రా[illegible] నరుదెంచిన నిచటిపాలెగాండ్రు సైఁపరని పృథుశర్మ సమాలోచించి కార్తవీర్యార్జునుఁ డొనర్చిన పాపనివృత్తి కలుగు

రాజు జడినూనె గుడ్డలు ధరించి తీర్థసంసేవకు బయలుదేరె ననియు నాయుడువు లెచటఁ దెల్లఁబడిన నాతఁ డచట నెలవుకొను ననియు నెల్లకడలఁ జాటుచుఁ దన్నొదార్చుచు నమరావతికిఁ గొనివచ్చెను.

ఆరా జుదయసంధ్య సకుటుంబముగఁ గృష్ణాతీర్థమునఁ గ్రుంకునెడ మాష్టు లెన్నో దౌష్ట్యము లొనర్చిరి. వారి ప్రేరేపణ భట్టుఁ డొకఁడు గొంకరాజు నగ్గించి యల్లురాజాగ్రహామునకు గుఱియయ్యెను. దానికిఁ బ్రతిగా దొడ్డన బిడ్డ లాబట్టు మెడలో నినుపకడ్డి దవిలించి మెలిత్రిప్పి తగునెడ మొఱపెట్టుకొమ్మని తఱిమి పలికిరి.

చతుర్ధఖండము

ఈ సీలివార్తలు చందవోలున కంతలో నెగఁబ్రాఁకినవి. తోడనే గొంకరాజు కొలఁవై పరాజితుల నీసడించుచుండెను. ఇంతలోఁ బరాభూతుఁడగు భట్టుఁ డెగఁజేదుకొను చేతెంచి కృష్ణాతటమునఁ జరిగిన భంగపా టుగ్గడించు చుండెను. మాష్టుల పీచమణఁప నలుగురా జంపిన దూతలు చందవోలు వీధులంబడి యెవరిని గైకొనక గొంకని కొల్వు సొచ్చిరి. సొచ్చి పిఱుదీయక పన్నిదములు సఱచిరి. మాష్టులోడిన గొంకరాజపుత్రిక ననుగురాజున కిచ్చునట్లును దామోడిన నలుగురాజు సబాంధవుఁడై గొంకని గొలుచునట్లును నేర్పాట్లులు జరిగినవి. తుట్టతుదకు మాష్టులోడిరి.

పంచమ ఖండము

గొంక డనుకొన్న ప్రకార మలుగురాజునకు బిడ్డనిచ్చి పలనాఁ డరణము క్రిందఁ జదివించెను. అలుగురాజు కొన్నాళ్లందుండి సభార్యముగ నోడరేవున నివాస మేర్పఱుచు కొనెను. శర్మకిది గిట్టక కొమ్మనతోఁ గలిసి యిరువీళ్ల నవమాంతము గూలఁద్రోయ గమకించు చుండెను.

ఈ విషయమై కొమ్మనపత్ని పేర్నిని యుంపుడుకత్తెయగు పైడంత పాపసాని కింతమేసి తన పెంపుడు కూఁతురు రాజ్యశ్రీతోఁ గుట్రనడుప సాగినది. ఆ బిడయుఁ బృథుశర్మకు భార్య యయినట్లు తన్నతఁడు మోసగించి బౌద్ధులఁ గలిసి నట్లు కొమ్మన పత్నికడ నాటక మాడఁదొడఁగెను.

ఇంతలోఁ గొమ్మనవచ్చి పృథుశర్మ నిర్యాణము చెందెననియుఁ దచ్ఛవపరీక్ష నేఁడు జరుగుననియుఁ జెప్పి ఆ శవమును స్వాధీనమొనర్చుకొను నుపాయము వారికిబోధించి యప్పుడపుడే కొంపెగిరిపోవు నట్లెల్లంత గొల్లున నేడ్పించెను. ఇది కర్ణాకర్ణికగా గొంకనికిఁ దెలిసి మంత్రిని రప్పించి తన కైన యెడ రేమని యడిగెను.

దుఃఖార్తుఁడైనట్లు నటించు కొమ్మన్న పృథుశర్మ తన మఱఁది యనియు మాతరశ్రీయను పేర బౌద్ధులఁగలిసి యేడాది క్రితమే తన్నుడఁబాసె ననియు నతని సతి గోడు వినఁజాలకుంటి మనియు సంస్క్రియ నిమిత్తము తచ్ఛవము తమ కీవలెననియు నృపతిని బ్రార్థించెను.

బుద్ధరాజిది సవితృక్తి కొమ్మనఘుటకుఁ డనియు శర్మకు శ్రీరసాయన మహాభూతాన రూపవికృతి గలిపించి బౌద్ధపదాచార్యత్రిగా నొనర్చెననియు అతఁడు భూర్జపత్రము మ్రింగి త్రుంచుట మన గుట్టుమట్టుల నెఱింగించుటకే యనియు భూపతి కెక్కుఁజెప్పి తత్స్థానము నీకుండ నడ్డువాట్లు వేసెను.

మంత్రి కిది తెలిసి రాజ్యశ్రీ శర్మ కిల్లాలైనట్లు నిరూపించి రాచనగరికంపి కలువో నేడ్పించి యాశన ముపాయమ్మై సంపాదింపఁ గలిగెను.

షష్ఠ ఖండము

పృథుశర్మను సమాధి చేసిరి. బుద్ధరా జనుమానమున నాత్మీయులఁ గొందఱ నటఁ గాపువెట్టెను. కొమ్మన్న యొక నాఁటి నడిరేయి శర్మ సమాధికడ కేగి దానిని కుళ్ళగించి దట్టెమునుపై కెత్తి శిత గర్భస్థమగు భూర్జపత్రమునుగ్రహించి విషయమంతెయు నాశ లించుకొనెను.

ఇంతలో నావులింత లెసఁగి పెఱలున్నారనుశంక నాశవము నకు వీరపూజలు సలుపవచ్చినట్లు నటించి తన మేని యాభరణములు కొన్ని కళేబరమున కలవరించి దాని నెప్పటియట్లుంచి గృహాభిముఖుఁ డయ్యెను. ఈ విషయ మెఱిఁగి పోయిన కాపరులు బుద్ధరాజునకు దీని నామూలాగ్రముగ వినిచిరి.

కొమ్మన్న రాకకు శివతాతిప్రభృతు లింట వేచుచుండిరి. ఇంతలో నమాత్యుఁ డేగుదెంచెను. వచ్చుటె తడవుగ శివతాతి ప్రభృతులు వ్యగ్రులై రాజ్యశ్రీ మన గుట్టుమట్టులు

ప్రభువునకు నివేదించెనయ్యు, ఇందంతయు పై దంతానాపసాని మూలమున నాపై వెలార్చవలసివచ్చెననియు లజ్జించిన మొత్తు కొనిరి.

కొమ్మన పైకి నొచ్చుకొన్నట్లు సటించి నాకి ఘార్జ పత్రమందలి విషయ మావేదించి బౌద్ధకూట విధ్వంసము నకుగా రహస్యమార్గమున సమరావతి కంపి తాను శయనా గారమున కేగెను.

తెలవాఱుసరి కూరు వెడలరాదని ప్రభుత్వమతని కాజ్ఞా పత్రమంపినది. తా నా విషయ మామూలమెఱిఁగి తన గూఢ చారుల గతు లేమగునోయని త్రొక్కులాడఁజొచ్చెను. తన పత్ని లోగడ నా చిక్కులన్నియుఁ దొలఁగఁ కట్టుబాట్లేర్ప ఱిచి వచ్చినదిగాన భర్త నోదార్చి లోనికిఁ గొంపోయెను.

సప్తమ ఖండము

శివతాతి ప్రభృతులు పట్టుపడిరి. పిట నడచు తెనాక రాజ భటులు చందవోలున కెడవ్వనసున్న యావంటతో ప్రలోని కలకల మారయ నేగిరి. బంధితుల హస్తములు మాత్ర మేమరకుండిరి. ఆ సందడిన కొమ్మనపత్ని పంపిన వ్యక్తులు శివతాతి ప్రభృతులఁ దప్పించి తమచేతులు భటుల కరము లందుఁ జొనిపిరి. హారాదమఱచి యుంటచే నీ తిరుమఱపు లంతగా గమనింపలేదు. పిదప నిరువాఁగులవారికి సిగపట్లై రాజాస్థానమునకుఁ జేరిరి.

ఆ వనిలో సుధన్వుఁడు రాజ్యశ్రీ వేషమున నురి దవిలించు కొని గుటగుటలాడుచున్నట్లు నటించెను.

భటులనుండి తప్పించుకొన్న శివరాత్రి కొమ్మనిన్నపత్ని పంపిన యంబరాదుల నలవరించుకొని యీపె నా చెల్లెలని సుధన్వునిపైఁ బడి యంగలార్చెను. మూఁగిన మూఁక లౌను కానోపునని కొంత సానుభూతి నెఱపి తమ కోరినట్లు వారిని గొంత దవ్వనిచి వచ్చిరి.

ఈవార్త చందవోలున కెగఁబ్రాఁకినతోడనే గొంకరాజు వారి నన్వేషింప వలఁతులగు భటాగ్రణుల నంపెను.

శివరాత్రి సుధన్వులాఁదు వేసముల నూడ్చి మార్గముబడి విషయాంతరమునకు దిగిరి.

మంత్రి శ్మశానమున కేగినరాత్రి సుధన్వుఁడు నేల మాళిగలో బంధితురాలైన రాజ్యశ్రీని దప్పింప నటకేగెను. అందుఁ బలుచిక్కులకు లోనై యామెను దప్పించి మంత్రి గృహమునకుఁ జేర్చి శివరాత్రి ప్రభృతుల విడిపించుటకుఁగా మా కందవనమున నీ తంతు నెఱపెను.

ఈ విషయ ముగ్గడించుకొను వీరిర్వురు మధ్యాహ్నమున నొక కుంటగట్టు చేరి విశ్రమించిరి. వీరి యీఁగడ నరయ వచ్చు రాజభటులు నిటకుఁ జేరిరి. తోడనే ప్రసుప్తులగు వారిని లేపి పరీక్షకుఁ గడఁగిరి.

వీరు ప్రత్యుత్పన్నమతులు గాన మేము రాజభటులము మీరే ద్రోహులని కథ నడ్డముగాఁ ద్రిప్పిరి. కడ కొండొరులు భూనా బొడ్డుపాలని యెవరిత్రోవ వారేగిరి.



కృతిస్వామి

కృ తి స్వా మి

శ్రీ మేకా గన్నయ్యచౌదరి గారు

కృతికన్యకు ముఖతిలకము
మతిమద్గుణ వర్ణనమ్ము మత్కృతికన్యా
వ్రత మెట్టిదొ ? సుశ్లోకుఁడు
పతియయ్యెన్ సుకృత మొకరిపాలిటి సామ్మా !

తమకీర్తిధ్వజ మిమ్మహాంధ్ర ధగణిన్ స్థాపించి దీపించు ను
త్తమ ధీశాలురు చన్నమార్గము లనింద్యమ్ముల్ కళాదేవతా
శ్రమరంగమ్ము లపార గౌరవ కథాస్థానమ్ము లం చీకృతి
ప్రమదామానససూనసాయకుఁడు సంభావించు నశ్రాంతమున్.

ఈ మధురాశయమ్ము లుదయించినదాది కళాప్రపూర్ణ సల
శ్రీమహితప్రమోద రసచిత్తు డెలవ్వ నౌకస్థు * పంచశ
గ్రామణి నంపె మాకడకు గౌరవభాజనుఁ డస్మదీయ కా
వ్యామృతపానమత్తుఁ డతఁ డాడినవాక్యము లాదరించితిన్.

---

* శ్రీ అరమండ్ల వెంకయ్యచౌదరిగారు

కొన్ని వసంతముల్ గడచెఁ గోకిలకంఠము మూఁగవాఱిన
ట్లున్న మముం బయింబడి తదుక్తవిధుల్ పేరరేపఁ జొచ్చె నీ
సన్న గ్రహించి కొందఱు రసజ్ఞులు మేల్పడి రైన నొక్క మా
గన్నయ నాయకాగ్రణికె గాదిలి నెచ్చెలి కీఁదలంచితిన్.

ఇది యొకనాఁటి సంఘటన మిర్వుర కీర్తి సంగతార్థముల్
పొంగలిన వప్పుడీ వినయభూషణుఁ డవ్వన నవ్వి మాకృతుల్
చదువని వారు లేరు రససంగతిఁ దేలనివారు లే రిటుల్
కొదికెద రేల! త్వత్కృతులు కోళ్లయి కూసిన వాంధ్రమండలిన్.

నాకతి ప్రీతిఁ గొల్పుఁ బలనాటి మహాత్ముల గాథలన్ననున్
నాకతి వంశగాథలనినన్ విపులాంధ్రయశో విభూషణ
శ్రీకము లాత్మ విక్రమ వశీకృతలోకము లాచరిత్రముల్
నాకొనకున్న నో రడరి వ్రాయకయున్న కలమ్ము కాల్పనా ?

ఈ యభిమాన మిందునుదయించు తృణమ్మున కైన నాత్మలోఁ
బాయదు వారి శౌర్యవిభవమ్ములు నాకొని వారి ప్రాభవ
న్యాయ విధమ్ము లూఁకొని యనారతభారత వీరపూజలన్
జేయు మహాకవుల్ కవిత చెప్పిన నొప్పరి కింతురే ప్రజల్.

మానవుఁ డిజ్ఞతజ్ఞుఁడు భ్రమప్రమలన్ గనుగల్గి సప్త సం
తాన సమృద్ధిమై నెసఁగినం జెడఁ డంద్రుబుధుల్ నిజమ్ముగా
నీ నవఖండమండిత మహీవలయమ్మున శాశ్వతార్థముల్
కానముగాన నొక్కకృతికర్తయు, భర్తయు, దక్క నెక్కడన్.

నేను యశోభిలాషినయి నిస్తులకావ్యజగత్ప్రభుత్వసం
స్థానము లాసచేయఁ బెదతాతకతమ్ముఁడన నింతవాఁడనై
"నానను" భావమే తనగుణప్రతిభాస్థిరతావిభూతి చే
నేని ప్రసిద్ధచిహ్నమొకఁడేర్పఱుపన్ బ్రయతించునిచ్చలున్,

చౌదరి లక్ష్మయాగ్రణికి సాటెవఁడం చవుడప్పు రచ్చలన్
మూఁదలచేయుచున్నడ సమూహమొనర్చుమదంతరాత్మలోఁ
బాదుకొనన్ దదీయగుణబంధురతుందిల విగ్రహమ్ము సాం
పాదృతిపెంపు, నూరివ్యవహారము తెంపొకఁడొక్కఁ డుజ్జియై.

ఆ దివ్యమూర్తి భావాంబరవీధిలో
ధళుధళుక్కను ధ్రువతారనైతి
ఆ నిత్యమందహాసాంకూర రేఖలోఁ
గగ్గిపోవని మల్లెమొగ్గనైతి
ఆ ముగ్ధమోహన ప్రేమసరస్సులోఁ
బగవులెత్తెడు పాలతరఁగనైతి
ఆ నిర్భరవ్యవహార సూత్రమ్ములో
గ్రుక్కదిప్పని సాధకుండనైతి
ఆ మహాజ్ఞాన వార్ధియం దప్పుడప్పు
డెన్ని విజ్ఞానరత్నంబు లేరుకొంటిఁ
దాత దిద్దిన నాకింత దనుక నెట్టి
మొసరు దోసరదు మత్పుణ్య మేమిసెప్ప?

జాష్టి ప[illegible]లో ను
[illegible] తాతయ్యా జన్మ మిహపరములకై
[illegible]
[illegible] శుభయుతో[illegible] వారిన్ .

[illegible] ప్రసరుద్ధరించె విష్ణ్వాలయమ్ము
భక్తజనకోటి కన్నుల పండువౌలయ
మహిత ప్రాకార కళ్యాణమంటపములు
చక్కఁబడినవి తనచేతి చలువకతన .

కొన్ని తరముల తరబడి కూచిపూడి
కాణయాచిగఁ గాలమ్ము గడపినారు
తాలపాదు లఖండ విద్యావిధాన
గౌరవనిధాన భోగైక కాములగుచు .

మా మేకాపలజుల కీ
గ్రామము నెలవైనదాదిగా నిరువీళ్ళన్
మామలుగా జామాతలు
గా మెలఁగితి మన్న మెప్పు గలుగఁబలికితిన్ .

తాతకతమ్మునన్ ధనము, త్యాగము, భోగము, శీలమబ్బెనం
చాతత భక్తిచూపితివనా? శుభమస్తు భవత్ప్రవృత్తికిన్
బ్రీతిఘటిల్లె నీ యెఱుక పేరిట మా కొనరించు సత్కృతుల్
చేతమునించుచుఁగొనఁ గయిసేయుముమత్కృతినన్నమన్నడిన్.

తలఁదాల్చెన్ మదుపజ్ఞమైన కృతిరత్నం బర్థిమై శ్రద్ధమై
వెలలింపన్ సమకట్టితిన్ ఘన భుజావిస్ఫూర్త విశ్రాణనో
జ్జ్వలకీర్తిద్యుతు లుత్తమ[illegible]స్థానముల్ తత్కాల
స్థలమాహాత్మ్యములస్మదీ[illegible]ముల్

రావెళవంశజుల్ తొలుత [illegible]మైన కాకతీ
యావనినాథులన్ గొలిచి యచ్చటమంత్రులుదండనాథులున్.
భూవిభులాత్మబంధువులు భూరియశోవిభవాభిరాములై
ఈ విపులాంధ్రమండలము ఏలిరి తత్కాల మెన్నొకోవలై.

ఈకమనాట నింటికిఁ బడిండ్లయు గోత్రము లుత్తమమ్ములై
ప్రాఁకట ప్రాభవమ్ముల [illegible] దిట్టశాఖలం
దీకృతి నాయకాగ్రణి సమిద్ధకుటుంబి తదీయమైన మే
శాకుల మొప్పఁ గమ్మకుల [illegible] గర్భిశోభమై.

అందతిశాంతి దాంతిపరుఁ డంజయుచౌదరి రంగమాంబికన్
సుందరిఁ జెట్టవట్టి పరిశుద్ధుల నాప్యాయు పుత్రులంగ నెన్
కుందసమానకీర్తు లరికోటి భయంకరమూర్తు లాశ్రితా
నందనపూర్తు లాఱుగురు నందనులాతని పుణ్యమెట్టిదో.

ఐదువురాత్మజల్ పొడమిరన్నల తమ్ములకన్న మిన్నలా
గాదిలి బిడ్డలందఱను గౌఁగిటఁ గ్రుచ్చి సుఖించువారి భా
గ్యోదయ మేమిచెప్ప? సిరులుండిన సంతుపులక్కి సంతతి
శ్రీదయి వారికన్ సుఖము చేపడదన్నిట ధన్యులీదృశుల్.

ఇంటిలోన జ్యేష్ఠుఁడు కృతికర్తృవరుఁ డాసరసోదరప్రియా
నందిత బాంధవుండు సుజనస్తవనీయ చరిత్రుఁ డద్రి రా
ణ్మందిర పాపభక్తుఁ డసమానయశః పరిపూరితాష్ట ది
క్పుందర బంధుబంధురుఁడు గణ్యయత్యాగధనాగ్రగణ్యుఁడై.

తమ్ములు ధర్మరాజుగ హితప్రియులోకముదార ధర్మ త
త్త్వమ్మునఁ దల్లిదండ్రు లమృతమ్ముగ దారసుతాదు లాత్మదై
వమ్ముగఁ బండితుల్ కవులు బట్టులు చుట్టము లెల్లఁ గల్పవృ
క్షమ్ముగ గన్నయాగ్రణి రసజ్ఞశిఖామణిఁ గొల్తురిమ్ములన్.

ప్రణుతు లదల్చి యొంటరిగ భట్టకవీంద్రుని నాట్యగ్రంథము
ద్రణకగు విత్త మీఁగి కవిరాజొకఁ డంగడిలో నగప్పటం
గని తన కొంగు నింపుటవిగావె కళాదృతు లిట్టిదాన కం
కణకరముల్ శతాయువులుగా మనుగాత మిహాంధ్రమండలిన్.

కూరిమి కన్నులన్ గుడుపుకొన్నది శాశ్వతభాగ్యరేఖ వ్యా
పారమునందుఁ బట్టినది పైఁడియు ముట్టినదెల్ల ముత్యమై
తీరిన దీ మహాదశ విధిజ్ఞు తెలుంగుదు రేమొ ? మాకుఁగా
దా రవి చంద్ర తారక మనంత శుభప్రతిపాదు లీవిధుల్.

మాటలో బరువెంతో మాధుర్య మంతయూ
తూఁకమ్ము నెనరులోఁ దొంగిచూచు
కనువిప్పులో మాలిమికన్న నిబ్బడి కూర్మి
ఆర్ద్రిమానసముగం దనఘుళించు

ఆత్మపరీక్షతో నాజ్ఞ చొప్పడదట్టు
లైనఁ గార్కశ్య మావంత లేదు
చేసి చేయించుటా చేయు నేర్చినవిద్య
లనయమ్ము దానవాహినుల నీఁదు

ఇన్ని మధుర గుణము లెట్లబ్బెనందురా?
జన్మవాసనావశత నెసంగెఁ
ననుతెగాదు నిముసమాతని పొత్తుననిల్చి
విన్నఁ గన్నఁ దేలు విషయమెల్ల.

ఉబ్బెత్తు చెక్కిళ్ళ నుల్లసిల్లెడునవ్వు
దంతకాంతికిఁ జాల తరఁగలగును
చెవులంటి కొట్టవచ్చెడు నెన్నొసటి రేక
లరుదు కన్బొమలకు బిరుదులగును
వెడఁద ఱొమ్మున కిరుగడ వ్రేలుబాహులు
నిడుద జానువులకుఁ దొడవులగును
సిరులు చిందెడు లేఁత మెఱుఁగు చామనచాయ
నెమ్మేని కొసపరి నీడలగును
శైవదీక్షకైన స్వాంతమ్ము రుద్రాక్ష
తిలకలక్ష్మి కళకు నిలయమగును
ఖాది వస్త్ర ధారణాది నైపథ్యమ్ము
స్వీయ దేశభక్తి కాయువగును.

ఈ దృశ్యమంగళ మూర్తిని
బ్రాదుర్భవ దశ్రమేయ భాషా కావ్య
స్వాదు రసాస్వాదనసం
పాదిత నిర్వృతికిఁ బరమపావన మతికిన్ .

కృతికన్యా! సతివై తిని నాఁడను రక్తిన్ నిన్నుఁ గై సేయు నీ
కతనన్ శ్రీమదఖండ భారత కళా ఖండమ్ములన్ వీగ భా
రత కావ్య ప్రథమానకీర్తి యని రారా జాది కావ్య ప్రియుల్
కృతపుణ్యుల్ మతికెక్కు నప్పుడు తనున్ గీర్తింతురార్యోత్తముల్

ఓ కన్యాగ్రణీ! సక
లాగమములు వొదలుదనుక నస్మత్కావ్య
శ్రీ గరిమంబున భాషా
రాశికి నీకిస్పసిద్ధ రాదన్నక నిధులై.

ఆభాషణములు

వీరవరులఁ గన్న విశ్వంభరాదేవి
ఘూర్ణమాన గర్భగోళ మందు
విప్లవాగ్ని రగిలి విశ్వమ్ము భస్మమై
శాంతికిరణలహరి జాలువాఱు.

ద్వాదశ శతాబ్ద యుద్ధగాథలు మనింప
బయలుపడ్డ ప్రతాపాగ్ని భస్మమయ్యెఁ
బల్లెనాఁ డస్మ దంధ్ర ప్రపంచమునకుఁ
బౌరుషజ్యోతి యని పేరు పడిన దపుడు.

నే నిటువంటి వీర ధరణిన్ జనియించిన వాఁడఁ గాన మ
న్మానస రాజ హంస మసమాన తదీయ కథా సుధానదిన్
స్నానము లాడు, నే సుకృత జన్మ ఫలమ్మున కగ్గమైతినో
గాని, తదీయ దృశ్యములు కన్నులఁ గట్టు యథా తథమ్ముగన్.

చిన్న తనంబునన్ జికిలి చేసిన చిత్త మొకప్పు డేకలల్
గన్నదొ చెప్పఁజాల! గుణకారము నాఁడు గురుండు తండ్రితో
నన్న ఛలోక్తు లయ్యె హృదయ ప్రమదమ్మున కైన వేమొ! న
న్గన్నులఁ ద్రావి నీకతనఁ గాఁగలవాఁడ ననున్ మనస్వియై.

అరయిక కేమివచ్చె నపు డయ్యెకతమ్మున నుగ్గుఁ బాలతో
నఱిగిన దంధ్రభారత మనంతర మిద్ధకళాపిపాసమైఁ
దిరిగితి దీక్షఁబూని గురుదేవుల చెంగట సంస్కృతాంధ్రముల్
గఱచితిఁ దెల్గు వెల్గులకుఁగా నిలువెల్లను ధారవోసితిన్.

భారత వీర గాథలకుఁ బ్రాణము వోసి మహాకవుల్ కళా
ద్వారము లేర్పరించి రటుపైఁ గవులాసరణిన్ గమించి రా
ద్ధోరణి కైన లౌకికకృతుల్ పడిమాఱవు వస్తుగౌరవ
మ్మారయ కల్లిబిల్లి కృతు లల్లినచోఁ బడిమాఱు టబ్రమే.

ఏనిటు లంటినా? వలవ దెవ్వ రెఱుంగని డిట్టి దింత కీ
బానిస జీవనమ్ము లొకపాటివె? మాటికి మూఁగగానమున్
బోని కవిత్వతత్త్వములఁ బోదు మదృష్టపురాణగాథ లె
న్నైన రచింతు మాత్మకథ లన్న రుచింప వదేమిచోద్యమో!

జాతి చరిత్ర లారయు ప్రజాపరిషత్తుల కాంగ్ల సాహితీ
జ్యోతులు దారి సూపిన నయోమయగాథలఁ ద్రవ్విపోసి రా
వ్రాఁతలు హేతుబద్ధములు వాస్తవికమ్ములుగా గణించి వి
ఖ్యాత కవుల్ రచించిన మహాకృతులాంధ్రుల కింతయొప్పునే!

కవి సరికట్టి మా ప్రజకుఁగాఁ గృతు లల్లు మభూతకల్పన
మ్మెవరికిఁ గాను పొమ్మనెద రిద్ది నిజమ్మె కళావిభూతి లే
కవసర సంభవమ్ములు తమంతటఁ దామ నశించుఁగాన స
త్కవులు సమన్వయింత్రు ప్రకృతస్థితు లాదిమ బోధనమ్ములన్.

కవి కుల మెచ్చ లొచ్చలకుఁ గా దొక రేవునఁ ద్రావువారికీ
రవరవ లేల ? జాతి వివరమ్ము లొడమ్ముల నేర్పరించి స
త్కవి నుతికిన్ వృథా కుకవి గర్హణకున్ దలకొందు రింతకున్
జివగల కబ్బముల్ బ్రదుకుఁ జెప్పెడి వేమితరప్రమేయముల్.

తొల్లి సడల్ప కిప్పటి విధుల్ నిరసింపక ప్రాఁత క్రొత్తలం
దుల్లము సేర్చి దేశికవితోచితమార్గములన్ గమించు మా
కొల్లని దేమి కద్దు ? వివిధోజ్జ్వలకావ్యకథార్థయుక్తులం
దల్లరి పాలుగాని కవితాసవ మానెద మెల్ల వేళలన్.

లెక్క కెక్కైన నన్నయ బలెన్ సముదంచిత సంస్కృతమ్మునన్
దిక్కనవోలె నింపొలయు తెల్గునఁ బల్కుట దెప్పరమ్మె దొ
క్కొక్కరిసొమ్ము వారికృతు లూఁకొని వాకొని తెల్గువారలు
క్కెక్కిరి తత్పదమ్ములు భజింపని యాంధ్రకవీంద్రులుందురే?

ఇట్టి విశ్వకవుల నేప్రొద్దు కొండాడి
తత్కవిత్వ సంప్రదాయ మరసి
ఆంధ్ర వీర భారతార్థావగాహినై
ప్రకృత విషయమున కుపక్రమింతు.

పల్లెనాటి కథలపై భ్రాంతి దొడరిన
వ్యక్తు లానుపూర్వి కాస సేతు
రున్నరూపు దవిలి విన్నంత కన్నంత
విశ్వసించినంత విశదపఱుతు.

మున్ను మధ్యరాష్ట్రముల వన్నె కెక్కిన
జంభనా పురమ్ము జబలపూరు
తత్ప్రశస్తి కన్నఁ దలకట్టుగా నున్న
నాగలాపురమ్ము నాగపూరు,

ఇద్ధకీర్తి కైన యిప్పట్టణద్వయీ
మధ్య భూమి చేదిమండలమ్ము
పావనాంబు కలిత రేవాభివర్ధిత
సస్య సంప దాఢ్య జనపదమ్ము.

ఈ సరిహద్దు లొక్కతమ యేల్బడి క్రిందికిఁ దెచ్చి హైహయుల్
వాసి గడించి రందు రనవద్యము తచ్చరిత మ్మొకింత క
న్నాసిన దింతకెంత పడిమాఱినఁ దత్కృతసాహసిక్యముల్
వేసిన వేయి రూపు లయి వెల్గిన వాదిమ చేది భూములన్.

వీర కలచురి రాజుల స్వైరు పడసి
రతి రథుం డందుఁ గార్తవీర్యార్జునుండు
తత్కథలు నర్మదాసముద్యత్తరంగ
ఘుంఘుమధ్వాన నిభృత దిగ్గోళకములు.

ఈ పురాణ ప్రసిద్ధప్రతాప మహిమ
గప్పు మన్నది హరిదష్టకమున యందు
ఇతని కేశవతరమువాఁ డిందునందుఁ
జారుతరకీర్తి సుందర చక్రవర్తి.

గజ ఘటాఖేట ఖేలనోత్కట కఠోర
హుంక్రియాపూర్వ దృఢ ధనుష్టంక్రియా ప్ర
బుద్ధ దిఙ్నాగుఁ డీ రాజపుంగవుండు
కాఁపురముండుఁ బాల మాచాపురమున.

ఇతఁడు షడ్గుణ విషయైక చతురుఁడైన
నధికృతులు సుపధాశుద్ధు లగుటఁ జేసి
మూఁడు పూ లాఱుకాయలై నాఁ డెసంగెఁ
జేది దేశము జిల్లునఁ జీఁదకుండ.

ప్రబల రాజ్య కార్యభారమ్మునకుఁ దోడు
వార్ధకమ్ము బలిసి వాంఛ లెడసి
తన కుమారమన్మథునకుఁ బట్టము గట్టి
భోగ ముడిగి రాజయోగి యయ్యె.

జనకు నాజ్ఞ మీఱ కనుగు రాజాగ్రణి
ధర్మదండ మెపుడు తాల్చినాఁడొ?
నాఁట గోలె శత్రుధాటి ప్రారంభమై
ముమ్మరమగు విప్లవమ్ము దొడరె.

అందు మహమ్మదీయ నృపు లాహవదోహలులై సమస్త ది
క్కందరముల్ వగిల్చి రరికట్టు సమృద్ధులు లేమిఁ జేది రా
జ్యేందిర కైవసమ్మయిన దీకతనన్ విగతప్రతాపుఁడై
సుందరరాజ నందనుఁడు జోబిళులం బచరించె వారికిన్ .

అది సుత రాచబిడ్డ పుప్పు లమ్మిన యూరన కట్టె లమ్మ లే
కెదఁ దపియించి తుట్టతుద కెందయినన్ దలఁ దాఁచు కొంటకై
కదలె ననంత భోగము లఖండ విభుత్వ మవక్రవిక్రమ
మ్మది యిది యేల ? మానధన మంత వృథా దురదృష్టజీవికిన్.

తృణ కాష్ఠ జల సమృద్ధిగఁ
దొనఁకెడు జనపదము లరయ దొడ్డన సచివా
గ్రణి ముందుఁ బయన మయ్యెను
దన కించిన చటుల భట కదంబము తోడన్ .

హృదయ వ్యథతో రిపుజన
కథతో రేవగ లనేకఖండములు నదీ
నదములు క్రమించి సాక్షాత్
త్రిదివమ్మను బోని తెల్గు దేశము సొచ్చెన్ .

వినరుగా, నాఁడు చాళుక్య విజయలక్ష్మి
ఆంధ్ర భూములఁ దాండవ మ్మాడె నందు
రప్పటికె పల్లవాధిపత్యమ్ము సడలి
కొన్ని సామంత కూటముల్ కుదురు కొనియె .

చోళ రాజన్యు లందఱి శూరు లయ్యుఁ
గడమఁ జాళుక్యులకు సరిగాఁపు లైరి
అయినఁ దద్బాహు శౌర్య ధైర్యాపణముల
విమతు లభయాంక ముద్రలు విలుచు కొనిరి.

మధ్య మధ్యఁ దొడరు మత యుద్ధములలోన
చేయి గలిపి శాక్యసింహు లైరి
వారి బౌద్ధధర్మ వైశిష్ట్యమునఁ జేసి
కలఁత లెసఁగె నంధ్ర ఖండ మందు.

వేద జడులు గొలవెట్టిన వెలనాటి
ధరణిపాలుఁ డింత తలఁక లేదు
ప్రభువు ప్రాపు వడసి బౌద్ధ సన్యాసులు
తెనుఁగు దేశ మలమి కొనిరి మనిరి.



వీరభారతము

అలుగురాజు



“ కడచి పోయిన పలనాటి గాథ లెల్లఁ
ద్రవ్వి తల కెత్తుకొన్న దాంధ్రప్రపంచ
మీ దురంత స్మృతికి గుండె లెరవు దెచ్చి
కవులు కథకులు వర్ణింతు రవిరతమ్ము. ”



అలుగురాజు

ప్రథమ ఖండము

బౌద్ధ గురుఁ డమరావతీ పట్టణమున
విడిసె నను వార్త ప్రభుశర్మ విన్నదాది
పట్టుమని కూడు నీళ్లేని మాట్టతోసక
వాడ వాడలు డీకొల్పి సాఁచు గాని —

ఫలమొనగూడకుగ్రుఁడయి బౌద్ధగురున్ దెగటార్చునూహలన్
గలఁగుచు జైత్యవాటి కెడగా నడు గామడగా నెకాయెకిన్
వెలలెఁ దదర్థ మల్లుపృథివీపతి మంత్రి కృపాణపాణియై
నిలిచెఁ బురోపకంఠధరణిన్ బ్రభుశర్మ వినిర్ణయమ్మునన్ .

ఆ నడికిరేయి కృష్ణాతటాంచలమునఁ
ద్రుళ్లిపడి క్రేళ్లుఱుకు మనుబిళ్లఁ దగిలి
పాఱు తెంచెడు మొకముపైఁ దారసిల్లు
నగ్నదృశ్యమ్ము పొడకాంచి నాఁడతండు .

పిడుగు పిడుగు దాఁకు వడువునఁ బెటపెట
లాడిపోయె దొమ్మ లూడిపోయె
లేటమొగము గాదు నోట మాటున్నదా ?
ఆతఁడపరకాలుఁ డైన నేమి ?

చూపులఁ గోపతాపమున జొత్తిలినన్ హృదయమ్ము మాత్రమూఁ
పూఁపున కాఁగిపోవు నటు లుండెఁదదద్భుత దృశ్య మింతలో
దాపయి నట్లు కట్టెదుటఁ దాండవ మాడిన దట్టి గూంతమున్
మూఁపున వ్రాలినట్లు బలు మోమయి న్రాస్నడిం కాస్ప మన్నడన్.

జివ్వున మ్రోసె బాణము "హరీ" యని కేక ... కేక విన్పడెన్
సవ్వడి మున్నుగా మెఱుఁగు చాడ్పున నొం ... బాఁటునన్
గ్రుచ్చిన తోడనే మెకము గుండెలు చేపుకు సొక్కి రేవునన్
గువ్వయి ఘూమతిల్లఁబడె గోండ్రని గాండ్రని యార్చి పేర్చుచున్.

అందొకఁ డాము పెద్దు పులి దంష్ట్రల ముష్టున నెద్దిపట్టి మున్
ముందదుగైన తోడన తెనుం దడవాఁగి మఱొక్కరుండు నా
బొందిని ప్రాణముండఁ గొనిపోయెద వే యనఁ దారసిల్లి పె
న్నందుల వోలె నిర్వురు పెనంగఁ దొడంగిరి కుమ్ముదుమ్ముగన్.

దొడ్డనాగ్రణి పృథుశర్మ క్రోవ లరసి
పెద్ద పెట్టున గూల్లు విన్పించు దెసకుఁ
బఱచి యొక్కింతసే పౌదుగఱచి నిలిచి
అప్రయత్నమ్ముగా జెప్ప లప్పళించి.

ఆ పెంజోతుల దెస నీ
బాసని దెస నురక నూచి బ్రాహ్మణహత్యా
పాపమున్నైపఁ బోయిరి దు
ర్వ్యాపారులు వీరి పేఁచ మణఁతు నఁటంచున్.

ఎత్తిన కత్తి [illegible] కొకఁడే పరుగొక్కఁడె వ్రేటుకొంకులున్
గత్తెరవా[illegible]బెజుఁగంబడిరమ్మొనగాం డ్రమాత్యుఁడున్
గుత్తుక [illegible]న దిగుల్పడి దీల్పడి మ్రొక్కినారతం
డెత్తునఁ [illegible]న్న నేమి? తుద కీడిగలంబడి రిర్వు రుర్వరన్.

అంజ మెడపట్టు త్రోడన
అంజలి గుంజలిగ నీడ్చు చప్పట్టున వా
రిం జంపు టొప్ప దనుకొని
అంజాయించుచు నమాత్యుఁ డవసర మడుగన్.

కనలుచు మంత్రరుద్ధభుజగమ్మొకఁ డూర్పు సెగల్ వెలార్చి ద
ప్పనిసరియై మఱొక్కరుఁ డబద్ధము లాడె నిఁకంతకంత కె
ట్లును దెగమన్న జుంజురుముడుల్ పెనవైచి నృపాలదత్తముల్
సునిశితఖడ్గముల్ బిరుదుసూడిగముల్ విడిచెన్ క్షణంబునన్.

పోయిన పోకమున్ నుదురువుచ్చిన కోల్పులు లాదురాత్మ్మల
త్యాయతఘాలముల్ వయితు రాదల లార్తురు ప్రాణముల్ తృణ
ప్రాయముగాఁ దలంతు రెటువంటిమహామహులైన దైవమున్
ద్రోయఁగలేరు కాలగతితోన భ్రమింపవలెన్ గ్రమమ్ముగన్.

ఆ పులిగోళు లాతోడవు లానిశితాయుధముల్ గ్రహించి యా
వైప్ర శరీరమ్ము చూడ కనివారణ భూసురుఁ డున్న చోటి కా
కోపనుఁ డేగె నంత మునుఁ గ్రోథుల నెత్తురు చిందు బాఁపడ
య్యాత్రపడనుండి తేజ నుదయానిలఖేలన చాలనమ్ములన్ .

నా ప్రాఁకు నా కి వేదనపడఁబు గనుంగొని పూర్వపుణ్య మే
దోయిపు డడ్డపడ్డ దమురో ? క్షణ మేమరపాదు మెంతలోఁ
గాయము గాయమయ్యె నడిగల్లుకొఁబోఁ బిడిగల్లు వడ్డటుల్
సాయము సేయువారలకె సంభవింపక గద కష్టనష్టముల్ .

నో రాజెనా ? వగర్తువు
నీరము వలెనా ? యఁటంచు నేరుగఁ గృష్ణా
వారిం బుడిసిటఁ దెచ్చిన
వారించుచు శర్మ దీనవదనము ద్రిప్పెన్ .

తోడనె గ్రహించి దొడ్డన వానీర
తరులు దళముకొన్న ఫలము సేర్చి
గొంతు గూనుచుండి కొసకొంగు లల్లార్ప
విప్రుఁ డూర్పుగాడ్పు విడిచి పలుకు .

పరమశివా ! నా యీ దు
ర్మరణమునకు వెఱవ నార్యమతరతుఁడనై
నరక ద్వారము దెఱచినఁ
జొరఁ బాఱెద వెనుక ముందుఁ జూడ నెపైనన్ .

ఏరు పుణ్యము గట్టుకొన్నారో ? తండ్రు
లివతలించెడు పొదలోని కీడ్చినారు
బౌద్ధు లజ్ఞానమున స్పృశింపరు గదన్న!
అయిన నీ దేహ మింకఁ గృష్ణార్పణమ్మె.

దొడ్డన సచివాగ్రణులా ?
జడ్డిగమున మిడుత పోటు సాగెం దమకే
రడ్డున్నను శివనందుల
గడ్డపు బలిదీతు రింతకన్నను గలదే ?

అవు నవు నంటంచు దొడ్డనాయండు పలికి
శర్జ మెఱిఁగింపఁ దన చెవి గఱచి నంతఁ
బౌరపడితివన్న ! తుద కింత పుట్టునంచుఁ
నేర నని శర్మ తన్నుఁ దా దూఱుకొంచు.

ఔరా నెత్తురు చిందఁ బోనడఁతు రయ్యా! కార్యభంగంబు సే
కూరెన్ బౌద్ధగురుండె గాదు మఱి తక్కుంగల్గు భిక్షార్థులూ
రూరుం బట్టెద రింక మీఁద మన ముద్యోగించి లాభంబు లే
దీ రేయంతయుఁ దీఱిపోవుఁడిది గాదే లిప్తమాత్రంబునన్.

ఉన్నదున్న దఖండయూపనిర్మథనక్రి
యోద్దండ విజయధ్వజోత్సవంబు
జరుగనున్నది ధర్మసంస్థాపనాచార్య
శ్రీపాదకర శిరచ్ఛేదనంబు

చెలరేఁగ నున్న నాస్తిక మతవ్యాపార
విధ్వంసక ప్రచార విప్లవంబు
మలఁగి పోనున్నది సద్వైదికస్థాయి
దివ్యకీర్తి ప్రదీపకళిక
శివ శివా! ముంచుకొని పడెఁ భువన మెల్ల
వచ్చెడి ప్రళయావహా సంక్షోభ తాప లేప
పుడమి పతులకె కేవల దుఃఖ వృష్టిఁ
ప్రజల కని మాత్ర మేమి లాభంబు కద్దు.

ఇది మతోన్మాద మనకు మీ కెట్లు సైతు
విట్టి సాంకర్యమునకు? నం దేమి కలదు?
వర్ధమాన మత మ్మొక వల్ల కాదు
బౌద్ధ మత మంతకన్న నిష్ప్రచారంబు.

మొగముఁద్రిప్పెదు తెప్పలార్చెదు ప్రజల్ మహాత్ములైగొట్టెదాఁ
టుగ రాజానుమతిం దెగించి రిది నిర్ధూతమ్ముగాఁ దోఁపఁ బో
దుగ దే! మాదృశులన్నఁబల్చదనమా? దుమ్మెత్తిపోయింతురా?
పగసాధింతుర? వంతగింతుర? వృథాబాధింతురా? భూధవుల్.

అని కటకటం బడం దన
కను గొలుకులఁ జింతనిప్పు కలు గ్రాలిన దో
డ్డన కలువో నిమురుచు సాం
త్వనముల నూరార్చి తెల్ల వాఱెన్ సఖుఁడా.

రేవుబడి జప్త్వ జవ్గాను
కావడి చప్పుడులు పడఁతుకల పరవడులున్
గోవాళ్ల పరిహాసనములు
త్రోవను విందయ్యెఁ జెవుల త్రుప్పం దులిచెన్.

పాన పానగఁ బర్వ లేయెండ పొడలు కొన్ని
నీటి ప్రబ్బలి పాఁ దూఁటి నెత్రుగంట్ల
నెజ్జడా లాలింపించిన వేపు చెడెద
విచటు వాయుటె శ్రేయోభివృద్ధి మనకు.

అమృగ మజిలిచెరి వా పెస్త్ర దర్శనేని
వేఁట నపమున ఏం ప్తేయు చేటికయ్యె!
నన్నుదరి క్రేంపు కన్నఁ కసన్న చేసి
తెలియు దని శేర్గ్రె నిస్పృహా మొలయఁ బలికె.

అంత నిర్వ్యంటితాయతనము సేరి
రండుఁ డాఁగె భూసురాగ్రేసరుడు
అచటి శేషు డిగ్గి సచివాగ్రగణ్యుండు
తైర్థికుని విధానఁ దీర్థమాడి.

ఆంధ్రి కుజ్యాల నీలహార వల్లరియైన
కృష్ణామతల్లికిఁ గేలుమోడ్చి
అఖిలాంధ్ర సంతతి కభ్యర్చితుండైన
అమరలింగస్వామి నభిభజించి

అలుగురాజు

భారత పుణ్య తపఃఫలమ్మగు శాక్య
మునినిస్తులస్తాపమునకు మ్రొక్కి
సూత్రశిల్పికి సద్యశోడిండిమంబైన
శారదాపీఠమ్ము సంస్తుతించి
తన మనః పరికల్పిత దైవతముల
నూహ సేసి తదంతర జ్యోతు లరసి
నిమిషమాత్ర నిమీలిత నేత్రుఁ డగుచు
మానవ ప్రవృత్తి నంతలో మఱచె నతఁడు.

తన్నవఁడో ఖడ్గ ధారాంచలమ్మున
నడఁచిన యట్లూహ లల్లుకొనుచు
తన నేత్రు బౌద్ధభూత మ్మొంగు పడఁబిల్చి
విడిచిన ట్లాత్మ భావించుకొనుచు
తన మతోన్మాద వేదన కన్యు లెవ్వరో
ఉల్లస మాడిన ట్లులికి పడుచు
తన విచిత్ర ప్రవర్తన కాంధ్ర చరితమ్ము
దూయఁ బట్టిన యట్లు దూపటిలుచు
తన మనోభావముల కనుగుణము లైన
కటికి చీఁకటి తెరలలోఁ గను మొగిడ్చి
కర్మభావి ప్రణాళికాజపమధూళి
మరగి బాహ్యప్రపంచమే మఱచినాఁడు.

లేయెండకున్ గాడ్పుటూమేల దిగజారు
నులివెచ్చ మంచు బిందువు లొకింత
కెరలి పాఱెడు నేటి కెరటాలఁ జెలరేఁగు
కమ్మని మూఁగ గానమ్మొకింత
రేవుపట్టున వగల్ రేకెత్తు గుబ్బెతల్
నీళ్లార్చ వచ్చి పోకిళ్లొకింత
తారకాసుర విజేతను మేలుకొల్పెడు
ధ్వజరాజ ఘంటికా ధ్వాన మొకింత
మంత్రిపుంగవు చిత్తసమాధి రేఁచె
నమ్మహీసురుఁ డన్నిటి కైనవాఁడు
ఇతఁడు సని లేపినం దాఁక వ్రతము చెడఁడు
పట్టుదల కీశ్వరుండైనఁ గట్టుపడఁడె.

ఆ బుగ్గ పుస్తీల కదనమ్ము భావించి
ఒత్తు మీసలు ప్రక్క కొడిసె నొకఁడు
ఎగు భుజమ్ములు తీవి కెంత యొప్పిన వని
మనమునఁ బొలార్చుకొనె నొకండు
పెడఁద లొమ్మును గాడిపడఁ జూచెఁ గాఁబోలుఁ
బంట్లూట లూరఁగా బ్రమసె నొకతె
కడగంటి సిరి కొడల్ గరుపాఱెఁగా నొప్పుఁ
దల మున్కగాఁ గంటఁ ద్రావె నొకతె

ఎవఁ డెవఁడె? క్రొత్త నాలక మెంత గలఁదు!
జీర్ణ దేవాలయమ్ము మ్రోవేఁ చేసినాఁడు
ఇష్టం వనారూఢు గాదు సూ కెందు క నెడు
రేవు గుసగుసలం జెప్పఁగ వసెంబె.

దీపాల దిన్నె కించుక
దాపున నొక రిద్దరీ కథలె ద్రవ్వుదు రా
చూపులు జుట్టిన వ్రేఁగులు
నా పురుషుని వెంటఁ దవిలె సపెపయములై.

అలుగురాజు

ద్వితీయఖండము

నాఁటి పులివేటగాండ్ర పన్నాగములకు
నిముస మమరావతిని నిల్వ నీడలేక
తుదకుఁ బృథుశర్మ దొడ్డనతోడఁ గూడి
పాలమాచాపురమునకుఁ బయనమయ్యె.

వీరల నమ్మి పంచెఁ బృథివీపతి బౌద్ధున కంగరక్షగా
వారు ధనప్రలుబ్ధులయి బ్రాహ్మణనాయకులోఁగి బౌద్ధునిన్
ఘోరవధం బొనర్చుటకుఁ గొంకరు దైవము తప్పఁజూచినన్
మేరువు పూరి పూరి మఱి మేరువుగాఁ బడిమాఱకుండునే?

ఆతనిఁ జంపఁ బంచి దురితాత్ముఁడు శర్మ తదీయహేతి సం
ఘాత నికృత్తబాహుఁడయి గడ్డకుఁ బుట్టెడు నీరుద్రావుచున్
ఘోరవనంబులం గడచి కొండలు దాటి నదుల్ తరించి పే
రూరు త్యజించి పోఁడె పనుగున్నను మిన్నులువడ్డ చోటికిన్,

ఆ నరరూప రాక్షసుల కై నను నేమొరిగెన్ దదీయపా
పానల దగ్ధులైనటులఁ బ్రాణము దక్కి నికృష్ట వృత్తికిన్
లోనయి రేఁతలేసి పనులున్ ధనలౌల్యమునం బొనర్తు రీ
బానిస జాతి మాత్రులకుఁ బాపము పండక పో దొకప్పుడున్.

ఆదియటులుండె భూమిసురు లందఱు బౌద్ధజయంతినాఁడొడల్
చెదరిన జెఱ్ఱులై సభలుసేసిరి గద్దెల హుంకరించి ర
ప్పదనున బౌద్ధు లెందుఁగనుపట్టినఁ దాటొలిపించి రై రి పో
బిదల కమండలు ప్రముఖభిక్షుక సాధనముల్ హరింతురా ?

బోడవంటి గడ్డిబొమ్మల సృష్టించి
కావి చుట్టి బూది కలయ నలఁది
వలసినట్లు వాడవాడ లూరేగించి
స్వగత దహనకర్మ జరిపినారు.

కావిశాటు లంటఁ గాలి తపించిరి
ముండనములు పగిలి మొత్తుకొనిరి
వలుఁద డొప్పకప్పెరలు వోయి వగచిరి
భిక్షుకులు నితాంత భీతి గదిరి.

వీరి దౌష్ట్యములకు వెఱచి బౌద్ధగురుండు
చండవోలున శనుచరులఁ బంచె
వారు ప్రభునియాజ్ఞ వడసి వచ్చి యధేచ్ఛ
దుండగములు సేయఁ దొడఁగి రిచట.

ఒకనాఁడుదయసంధ్య నుర్వీసురుఁ డొకండు
భిక్షుకుఁ డొకరుండు పెద్దతడవు
ఆలయప్రాంత తోయాధారమునఁ గ్రుంకి
నీ వెంతయును భేదభావ మొనసి
మొత్తులాడఁ దొడంగి ర త్తరి వారాఁగి
వాదు సెప్పిన పుత్రి వాకుఁడగుచు
పాఱుఁ డారకెఁ దూఱఁబట్టుచున్న నదల్చి
భిక్షుకుఁ డాతని పేరువాడి
నీ వనిన మాడ్కి బౌద్ధమ్ము నిలువ దనుము
స్వామి! మీ ప్రశస్తతా వైర్యత మేమిటయ్య!
ప్రాజ్ఞు లద్దానిఁ బ్రచ్ఛన్న బౌద్ధమంద్రు
నోరి చేశేల? తగ వేది దూఱవలదు.

బౌద్ధమత మొక వేళఁ గీడ్పడునుగాక
చెక్కుచెదరదు తద్ధర్మ మొక్కనాఁటి
కెందఱున్నారు మతకర్త లెందు నేని
ఇట్టి మతస్రష్ట నొకనిఁ జూపెట్టవయ్య!

వైదికమతమ్ము హింసాప్రవణము గాన
నిమ్ము చెడిన యహింసాత్మకమ్ము లైన
* శైవవైష్ణవముల కుపష్టంభకములు
జైనబౌద్ధములసి వేఱె చాటనేల!

* కొంద ఱిది విపరీతమందురు.

పాఖుఁడు

వైదికమతమ్ము తెగనాడు వారినాల్క
పట్టియలయిపోను బౌద్ధుల దరిసెనంబు
పాతకమ్మంద్రు వారి సంభాషణమ్ము
విన్న వ్యక్తికి నరకంబు కన్నఁ గలదె?

తలఁగు మవలికి దారిమ్ము ములుచ యనెడు
విప్రునకు నల్గి చూపఱు విన్నకన్న
దోస మేమన్న భిక్షుకుం డీసడించి
వేఁప కాయంత చేదున్న బాపఁ డితఁడు.

బసవఁ డిల్లై మున్ను బౌద్ధుల జైనుల
గాటఁగట్టి నఱుకఁ గత్తిదూసె
నతని ఖడ్గధార కితని వాగ్ధోరణి
కింగితమ్ము లేదు హితవు లేదు.

ఆన నే దే దెట్టెట్టూ
వినిపింపు మఁటంచు వారు వీరొక్కట మూఁ
గినఁ దప్పఁ గ్రుంకఁజాలక
వినిపించె నతఁడు శైవ విప్రులగాథల్.

కళ్యాణపుర రక్తగాథ లాలింప
నాడలు కంపించు మహోద్రేక మెసఁగు
ఈ దురంతస్మృతి కెత్తిన భీతి
నూరు నాఁ డొక్క పెట్టుబ్బూఁతలూఁగె

నీ పాపకర్మ మీ కెఱుఁగకున్నారె ?
చాళుక్యవంశాబ్ధి జైవాతృకుండు
జగదేకమల్లుని సహజన్ముఁడైన
త్రైలోక్యమల్లుఁ డీ దౌష్ట్యమ్ములకును
గుఱియై ప్రభుత్వమ్ము గూల్చుకొన్నాఁడు.
తన యుద్ధమంత్రియు దండనాథుండు
బిజ్జలుఁ డధిపతి పేచమ్మణించి
సామంతప్రభువుల సాహాయ్య మొనసి
తైలపదేవు నౌద్ధత్యమ్ము నడఁచి
కళ్యాణ కటకమ్ము కబళించినాఁడు
బలదేవుఁడను వీని కులమంత్రి ప్రబలి
సూయాణముల నేల చూఱకొన్నాఁడు
బసవఁ డీతనికైన బంధువేగాక
మేనల్లుఁ డల్లుఁడై మెప్పించినాఁడు
మామ పిమ్మట ముఖ్యమంత్రియై తాన
మాఱట రాజన్న పేరొందినాఁడు
వీర శైవుండయి పేరూరు లేని
జంగమయ్యల కూళ్లు చదివించినాఁడు
బిజ్జలుం డిది గని పెద్దకాలంబు
చెఱగొన నెట్లో కన్నొఱఁగి దండెత్తెఁ
బిమ్మట బద్ధసఖ్యమ్ము వాటించి
రీదుర్వినీతుల కిమతాంతరుల

కెన్నాళ్ళో నిల్వలే దీ సామరస్య
మెవ్వరో జైనుల నేడ్పించిరంచుఁ
ప్రభువు శైవులఁ జిత్రవధ సల్పినట్లు
కల్పించి బసవన్న కాల్ద్రిప్పినాఁడు
ఆనాఁటి శైవ వీరావేశములకు
వీరభద్రునకైన వెన్ను మన్నగును
కాలాంతకునికైనఁ గడికండలగును
హరహరా ! యని శైవు లార్పుచున్నపుడు
భూనభోగ్రమ్ములు బూఁరటిల్లినవి
కత్తులీటెలు నెత్రు గ్రక్కుచున్నపుడు
నెఱసంజవడుపున నేల జొత్తిల్లెఁ
దెగిన తలల్ మింటి కెగయుచున్నపుడు
పుట్ట చెండ్లనియాడునట్లు చూపట్టెఁ
బఱచునట్టులు నేల కొఁఱగు దట్టెములు
పెనసి వీథులు పీనుఁగుపెంటలై పోయె
కండలు, ప్రేవులు, గుండెలు, మెదడు
కరములు, శిరములు, నురములు, నరము
లడుసునఁ ద్రొక్కఁన ట్లపరూపులయ్యె
తెగఁబడి యిరువాఁగు లెగఁద్రోలుకొనుచు
నొక్కఁకొల్కికిఁ దెచ్చి రూరు నద్దెసలు
విడెల్లఁ దొలివేల్పు వెఱిగిన కరణి
నాబాలగోపాల మడలిపోయినది

మూసిన తలుపులై మొగసాల లెల్లఁ
గలువోయి లోలోన గ్రక్కతిల్లినవి
ఇంతలో విసరిన శ్లేను గ్రుంకినది
చిలిపి చీఁకటి కొండల్ ఏయ్యాపట్టినది
బసవ జగద్దేవ ప్రముఖు లారేయి
కరదీపికలతో నగరులోన చొచ్చి
పేరెత్తి ముమ్మార్మరు పిలిచి బిజ్జలుని
అఱవఁగా గొంతుగోసి రఁటయ్య పిదపఁ
బెరరేఁగి బసవయ్య బీభత్సగదుర
సివమెక్కి నలుఁగడఁ జెలకట్టనీక
పెన్నంది వడువునఁ బేరెముల్వాటి
పుర మగ్గి బుగ్గయి పోవుగా కనుచుఁ
ప్రళయ తాండవమాడి పడఁదిట్టె నందు
రీ గాథ తడపిన నెల్ల వెంటలను
సాత్త్విక పర్వమ్ము సాక్షాత్కరించు
ఇదె గాదు సబ్బినాయిర మండలమ్ము
పాలించు కాకతి ప్రోలరాజన్య
సతని పుత్రునిచే నిహతుని గావించి
తన కన్నతండ్రి హత్యాదోష మెడల
జైనమ్ము గాదని శైవ మిప్పించి
రారోజు లా దీక్ష లా విజృంభణము
లా మత్తోన్మాదమ్ము లలంతులంబోవు

పాప మాతని నన్న ఫలమేమి చెప్పుఁడ!
ఆ నూతి కా చేఁద కంత వట్టగును
నను నుల్లసుట్టు వాక్యమ్ము లాలించి
పడగ విప్పిన త్రాఁచుబామయి విప్రుఁ
డానోయి! బౌద్ధసన్యాసు లెందున్నఁ
గల్పనా చతురులు గర్వగంధాఢ్యు
లందు నీ వెంతయు నగ్రేసరుఁడవు
పాషండజాతికిఁ బరదూషణమ్ము
నాత్మభూషణ మన్న దలవాటుగాన
మిముగాదు మాలదైవము దూఱవలయు
వేదాలు తలక్రిందు వెలిఁగించినట్లె
ఉపనిషత్సారాంశ మొలికించినట్లె
అలఁతపుట్టఁగ నుపన్యాస మిచ్చితివి
శైవుల పై జబ్బచఱచి ప్రేలితివి
పూజ్యపాదుల నెల్ల బోకరించితివి
నెఱసు లెన్నఁగ నిన్ను నీవ పోలెదవు
తప్పున్న నిరు ఏళు లొప్పుకోవలయుఁ
బాడిదప్పిన పక్షపాతమ్ము వలదు
ములుచవై కథ నడ్డముగఁ ద్రిప్పఁ జన్న?
వీనుల విందుగా వినవోయి నావ!
బసవన్న ప్రేరణ బ్రాహ్మణుం డొకఁడు
జైనవేషమున బిజ్జలుని వంచించి

విషమిచ్చి నాఁడన్న మిషపెట్టి వాని
సూనుండు హైహయ సోమేశ్వరుండు
బసవని దెగటార్పఁ బరివార మంచి
యిమ్మడి బిజ్జలు నెసకొల్పె నందు
రాతఁ డీతని వెంటనంటి కొన్నాళ్ళ
కళవిగ్రామమున యందొక పాడునూతఁ
ద్రోయించి యాబిలోఁ ద్రొక్కించి రఁటగ
ఇందలి యాథార్థ్య మెఱుఁగ కన్నావె
కట్టుగాథల మభ్యపెట్టఁ జూచెదవు
పరమతస్థుల దూఱు పాపానఁ బోకు
మనృత మాడినవాఁడు శునకమై పుట్టు
సత్యమాడినవాఁడు సాధువై పుట్టు
నిహపరమ్ములకుఁ గా దీ బౌద్ధమతము
పాషండ బోధలఁ బడిపోకు మన్న
నౌను గా దనుచర్చ లతిశయిల్లినవి
మొడఁబట్టి గెంటిన నుడుగ రే మనుచు
జనులద్భుతంపడి రనుమాన పడిరి.

ఇంత గ్రహించుచుండి రొక రిద్దర దేవనిగా శివాలయ
ప్రాంత కటీతటీ నికటపాదపశాఖలనుండి చోడభూ
కాంతుని చారు లీకలహకాండకుఁ గారకులై రిగాన న
శ్రాంతము బౌద్ధులై దిక ప్రజల్ వెనఁగింతు రిదేవిధమ్ముగన్.

పరుల కెఱుఁగఁబడక తరుశాఖ లందుండి
రొండివిఱుగ జాలు రుద్వె రవుడు
ముక్కు మొగము నగిలి క్రొక్కు మొగము లైరి
కంచె కొక్కురుఁడుగఁ బంచజనులు.

గొడఁగి పాలు విద్రు గోష్పద మధ్యంబు
జెముడు గుబ్బవోలె జేగురించి
గూబ గుయ్యనంగ గురువులు వాఱుచు
గాలిగోపురమ్ము గడచె నతఁడు.

వాయపులియఁ దిన్న బాయెద్దుల విధాన
బావిపట్ల నేటి రేవు గట్ల
స్నానమాడు విప్రజాతులఁ బడఁ ద్రొమ్మి
చివ్వకెత్తి కాలు ద్రవ్వి రిట్లు.

ధరణి సురల ఫాలతలముల నక్షతల్
కానిపించెనేని కడన నిలిచి
పిలిచి నోళ్లు లడఁచి పెంపుడు పిచుకల
నెగయ విడిచి త్రోతు రిండె దొలఁగ.

అలవడ నేర్చిన వగుబిక్
గలవింకము లలికపట్టి కామధ్యములం
గల గంధాక్షతలం దం
డుల భ్రమ నిటలములు ముక్కుడొప్పలఁ బొడుచుక్.

నుదుములు నజ్జయి నెత్తురు
కుఁటపలుపడి ఖదులు సేఁతకుం జాలక వా
రదవదలై చిదగోదలై
సదనంబుఁ నోదిగి ఁగ్రమిత సాధుల వోలెన్.

గంధాక్షతలకేమి గాంగ కర్దమమైనఁ
బట్టించిరే ఫాలభాగములను
స్నాన సంధ్యాద్యనుష్ఠానమ్ములకు నేమి?
కోదుగ కుద్గసనీయు ముదికికోనిరె
తాళసంపుటికేమి దర్భాంకురములైనఁ
గీలించిరే బహుమూలములను
సముధికాధ్యయన ప్రచారమ్ములకు నేమి?
జాతు లార్యలోకింత చదివినారె?
దోడ్డివాఁకిళ్ల డే పని దూఱితూఱి
దిడ్డికంతలు పట్టక తెఱలి తెఱలి
బొత్తుగా నమరావతీ భూమిసురులు
దంగిపోయిరి మాష్టీల దాష్ట్యములకు.

కేలు మోడ్పని వానిఁ గిగ్గాడి వని దూఱి
కీల్లూడఁ బొడిచి మ్రొక్కించి రఁటగ
చీఁకటి పనికిఁ బంచెదనని తప్పితి
విడిమేలె యని పురు గేరి రఁటగ

ఇలు ద్రవ్వి పెట్టెద నిందని మొఱఁగితి
వేది తెమ్మని బైట కీడ్చిరఁటగ
మతము మార్చెదనని మాటిచ్చి కాన్పింప
వేమందువని గూటమెత్తిరఁటగ

బౌద్ధులం గొల్తువే ధమ్మపద మొకింత
చదువుదే బోడవగుదువే జనపదములఁ
బర్యటింతువె ? లేకున్నఁ బ్రాణముండ
దనిరఁటే రాచవస్త్రాదు లవనిసుతుల.

బాఁకుపోటున నెత్రు వడయ వచ్చునుగాని
ప్రేమామృతమ్మింత పిండఁగలమె ?
వాల్లభ్యమున మతవ్యాప్తి చేయుఁగాని
నీతివర్తనమందు నిలుపఁ గలమె ?
యుక్తివాదమున మే లూహింప వలెఁగాని
భగవత్పదార్థమ్ము వడయఁ గలమె ?
ధర్మదీప్తికి నిబంధనము లేర్పడుఁగాని
వర్ణవ్యవస్థ కేర్పఱుపఁ గలమె ?
ప్రాజ్ఞ లగువారె యీ ముష్టిభాగ్యమునకుఁ
గ్రుమ్ముకొని చత్తు రనవరతమ్ము వారు
వ్రేలువెట్టిరి వీ రేమొ ? కాలువెట్టి
రిందుఁ దక్కువ దిన్నవా రెవరు చెపుఁడు.

పశుమాంస మాపోవ మెసవి త్రేచెడు యజ్ఞ
పురుషుని పండ్లూడఁ బొడిచినారె
ఆస్తిక్యమునకు దవ్వై పర్యటించెడు
ధర్మదేవత కాళ్లు దఱిగినారె
పనివడి రక్తవాహిని నోలలాడెడు
ఖడ్గశక్తికి రక్షగట్టినారె
తల తోఁక లేని వేదాంత మాదేశించు
శాంతిభద్రుని వెన్ను చఱిచినారె
మఱియు మతమన్న నది నామమాత్రమునకె
స్వార్థజంతువు లీ చాయఁ జనవు వినవు
దీనిఁ బోనాడు నేఁటి వైజ్ఞానికుండు
యజ్ఞపశువయ్యె మారణ యంత్రమయ్యె.

మత మనున దెల్ల తెగలకు
హిత మొనగూర్పంగ వలయు నీ క్రియ హింసా
రతిమై నొండొరు రక్త
ప్లుతిఁ దేల్చిన విప్లవమ్ము పుట్టకయున్నే.

ఈ మాత్సర్యము కాలగర్భమునయందే గాదు ముందే కళా
భూముల్ మెట్టునొ? పూర్వవీరచరితంబుల్ ద్రవ్వ మా సాహితీ
స్వాముల్ లబ్బని మొత్తుకొందురొ? మతవ్యాపారతంత్రమ్ముగా
నామోదింతురొ? యిట్టివిస్మృతకథాఖ్యానంబుసామాన్యమా!

ఏవో వార్త లెసంగినట్లు పురమం
దేవీధి గాలించిరన్
భావజ్ఞుల్ కనుసన్నలన్ సయిగలన్
భావింతు రీ క్రేవ నే
రేవుం డిగ్గెదరంచు భూసురులు సం
ప్రీతాత్ములై పల్లవుం
డ్రోవల్ సూతురు పాపమూరుపులఁ బు
త్తుర్ రిత్త చిత్తంబులన్.

అలుగురాజు

తృతీయ ఖండము

తనపూర్వార్జిత రాజ్యలక్ష్మి నొక ధూర్తశ్రేణి కర్పించి వె
చ్చని కన్నీళుల వైదొలంగె ననుగుక్ష్మానాథుఁ డేమందుఁ జ
చ్చినఁ గీర్తింపరె? హైహయాన్వయయశశ్శ్రీకిట్టిదుష్కీర్తి గూ
ర్చిన తన్నేమని దూయఁబట్టునో? ప్రజాచిత్తమ్ము గుర్తించెనా?

చివర కా సచివాయత్తసిద్ధి బ్రదుకు
పగటివేషముకన్న నిప్పచ్చరమ్ము
ఎత్తివచ్చిన పృథుశర్మ పెత్తనమ్ము
ప్రెగ్గడం దిద్ది తన తృప్తి కగ్గమయ్యె.

నలునాళ్లయ్యెఁ బురంబువెల్వడి మహీనాథుండమాత్యుండు త
త్కులకాంతాజనతాసమేతముగ దిక్కుల్ దీనమై దూనమై
కలువో నేడ్చిన వప్పుడప్పుడు చమత్కారమ్ము ఘోరమ్ముఁగాఁ
దెలుఁగుం గాథలఁ దేర్చి శర్మ కడుప్రీతిం గొల్వ నుల్లాసియై.

అలుగురాజు

అలుగురాజు వాని కను భూసురాగ్రణీ!
ఏడుదీవులందు నీడులేక
వెలిఁగినట్టి కార్తవీర్యార్జునుని వంశ
మప్రతిష్ఠకైన దని తపింతు.

ఇంతపాప మెఱుఁగ మీ రేడుజగముల
జంతువైన మా కొకింత లెస్స
ప్రాభవమ్ము దొరఁగు ప్రభు వెందుఁ గొఱగాఁడు
వాని రాజ్య మవల వల్లకాడు.

వినుత రాజ్యమహిమ విడచుట మాక కా
డెంత లేసి వారి కేనిఁ గలదు
చేత వాతఁ గొలిచి జీవచ్ఛవములమై
బ్రదుకు టెంత భంగపాటు చెపుమ!

ఇంతదనుకఁ బాప మెండక న్నెఱుఁగని
రాణివాస మవసరముల మఱచి
నేల కొంగులనక నిదిరించుటకు నొత్తు
రేయిపగలు నొక్కరీతిఁ బుత్తు.

ధర్మదండ మిద్ధ ధాత్రిపాలించుట
కైన మాకు వలసకైన దిపుడు
రాజముద్రతోడ రాజసమ్మానాఁడె
తగులఁబెట్టి వగలఁ బొగులనేల!

చేదిరాజ్యలక్ష్మి చిత్తమ్ముతోపాటు
దిగ్వితాన మెల్ల దిగులుగూరె
రేక మోవకడరు రేవాతరంగిణీ
దుఃఖగాన మొకఁడె తోడుమాకు.

ఇన్నిపాసి హృదయ మెరియని దైనను
తన్నదీమతల్లి దర్శనంబు
స్పర్శనంబు దక్కఁ జననొల్ల దింతకా
సిద్ధతటిని మాకు వృద్ధగంగ.

హైహాయసింహాసంహానను లధిష్ఠించు
కృతకాద్రులం దల్ల క్రిందొనర్చి
మధుమాసదివస సమ్మద కథాదులకైన
యుపవనవాటిక లుత్తరించి
సమదమల్ల గజేంద్ర సంరంభములకైన
ఖురళికాగారముల్ కూలఁద్రోసి
ముప్రొద్దు శుద్ధాంతములు చల్లులాడెడు
జలకేళి సరసులఁ గలచియాడి

గుప్తభండారములఁ గొల్లగొట్టి శత్రు
లూచకోఁతకుఁ దలపడుచున్నవేళఁ
ప్రాణములతోడుతఁ బైటఁబడితి మిట్టి
ఘోర మెదఁగూరి కంటికిఁ గూర్కురాదు.

పృథుశర్మ
అది యట్టిద రాజేంద్రా!
హృదయము వదిలించుకొనుం డదేవని వగవన్
మదిచెడు నొండొకండైనన్
మొకటికి మోసంబు గదిరి ముప్పుఘటిల్లున్.

వెరవరి శత్రుకృతమ్మగు
పరిభవము సహించి పీలువడినన్ దొడరున్
తటి దప్పి తగిలినన్ మన
మెరియంగం బొగిలినను సమస్త మెడలున్ సడలున్.

మన నొసటం బ్రొద్దుపొడిచెనె
జననాథా! విపులరాజ్య చక్రభ్రమణం
బునం దల్లక్రిందులై కడ
చనిరి విశాంపతులు వారి చరితము లసదే!

చదురుల కింపనివైనన్
మదిగుదురుట కిట్టె వల్లమాలిన నీతుల్
చదివెద మెన్నో విధులన్
బది కొక్కండునుసైతఁ 'మొంటం'బట్టునె తుదకున్.

భావజ్ఞులు కార్యము నెడం
ద్రోవకుం డెదనమ్మి కొలుచు దొడ్డనప్రభృతుల్
మీ వాల్లభ్యము నిలువం
గావలంతులు వారినమ్మికకు వలదుడుగన్.

దారసుతాదులతో ఘో
రారణ్యము లనక దుస్సహశాపవశాన కీ
వీరాగ్రగణ్యుఁ డెంతో
సూరిమి దై వాజిమిమ్ము గాలిచి తిరుగఁడే.

జోసో మహాపాత్రరెంగ
త్స్వాంతుల్తై శత్రుజలధి గడచెద రాపైఁ
జే పడజె చేదివిజయ
పహ్వాపద లిలుగట్టుకొనవఁటన్న నృపుండున్.

అలుగు మోసఁగ దూపుచెడి వల్లకాడైన
శిధిలభూములు కాస చేతుమయ్య
విన్నవై శ్రీదేవి కన్నీరు నించిన
శుద్ధాంతములవంకఁ జూతుమయ్య!
గుఱ్ఱపు వాఱి నెత్తురు వాఁకలాడిన
శృంగాటకములఁ జరింతుమయ్య!
పాలిమేర లొత్తి శత్రులు కత్తిగడిగిన
రేవాంబువుల పోయి లింతుమయ్య!

చేదిరాజధాని కీ దురదృష్టముల
కెప్పడో ఋణము దీజె నింకమీఁదఁ
బాతపడినఁగాని పాలనూచాపురి
కడుగుపెట్ట మిది యథార్థమయ్య!

నీ వనినట్టు లేతఁడౌక నీతికి నిల్చి నిరంతరమ్ము మా
సేవకుఁ జిత్తమిచ్చి కొలిచెన్ సత్వృత్తము విస్మరింప కా
భావజరూపులన్ సుతులఁ జానకియంచు భార్య నీ క్రియన్
భూవరుఁడో స్వామి గహనభూషలఁ బ్రద్వ సమాత్యులుందురే!

కాళ్ళులుపొక్కి బిడ్డ లొరగాలిడి తంతిసమక్షమందుఁ గ
న్నీళులు గార్చుచున్నపుడు నేలఁబడుండి భృశార్తిఁబొక్కి ని
ల్లాలువగర్చుచున్నపుడు సరిగ్గముసేసెడుఁ తన్నిమిత్తమై
వేళకుఁగూడు నీళ్లనఁడు వేసఁడీడెఁ గూర్చె యెట్టిదో?

అన్నిటికన్న మా హృదయ శల్యత్రికంబుగ దుఃఖ దూనమా
చున్న దదేటి కందువా? సముజ్జ్వలపుణ్యచరిత్రలందు మా
విన్నదనంబులన్ గృతక వేషముఁ నిరించి ముందు మా
పిన్నలఁ బెద్దలన్ బయటఁబెట్టక పోషించుఁ బుణ్యుఁడా!

తాతలు తండ్రు లీకరణిఁ దాల్చిరిటయ్యా ధమాలనీల భ
ల్లాతకి తైలవస్త్రము లలాబులలాటఘట్టన్ సహించిరే
లాతములన్ ధరించెరె? దళాలలలో నెఁ జరించిరే యప
ఖ్యాతికి దుర్వినీతి కిపుడై తివనన్ భృగుశర్మ సన్మలిన్.

ఏటుపాటు తప్ప దే యొంటి కాగొడు
గెట్టి ఘటకుఁడైనఁ బట్టసలయుఁ
దాత లండలములఁ దలక్రిందు లైరని
మనుమ లేన్గునెక్కి మడియువారె?

మన పురాణవీరు లనుపమ తేజులు
మాయలొడ్డి విక్రమముల నడ్డి
ఆత్మరాజ్యభోగ మనుభవింప వెలింగి
అప్రతిష్ఠ కగుదు మందు రనఘ !

ఖడ్గధారచేతఁ గౌటిల్యనీతిచే
నేల నాల్గుచెఱఁగు లేలఁగలరు
శాంతిముద్రచేత సౌజన్యవృత్తిచే
నెల్లిదముల బిచ్చమెత్తఁగలరు.

ఆత్మరక్షణమున కాయుధజీవన
మ్మన్య సంగ్రహమున నాదరమ్మ
కార్యసాధనమునఁ గౌటిల్యతంత్రంబు
సౌఖ్యజీవికెప్పుడు శాంతివలయు.

ృన శాంతిదూరులయి సన్నభూములు సంచరింతురో ?
లమాత్మరక్షణకుఁ గృత్రిమసాధనముల్ వహింతురో ?
నము దైన్యమంచు మొగమివ్వదురో ? తెగి విక్రమింతురో ?
వర ! నిర్ణయించుకొని పోదగు నీ పితలాట మేలొకో !

ా మమ్మెదనమిస్త్ర వై దొలఁగు డేలిలన్ సమరింతుమో ?
మ్మెందుల కబ్బులేదు చెడఁద్రొక్కగెన్ బ్రహ్మతేజంబు మా
దార్యోన్నతిసాధ్యప్రపంచమున మతత్వాతమ్మువాటిల్లు మీ
దేవాంఘ్రి సమర్చనాభరతికిన్ బూర్ణాయురభ్యున్నతుల్.

సంతోషమ్మునఁ సాగుఁ డంద్రధరణీ సామ్రాజ్య మిం గోట సా
ధింతున్ జేదిధరాధిపత్యమునకై దిగ్యోధులన్ ఢక్కా ప్రవే
యింతున్ వైదికధర్మసంస్థితికిఁ బ్రత్యేకధ్వజస్తంభ మె
త్తింతున్ దుర్భరవైరిగర్వదళనోద్వృత్తిన్ బ్రవర్తించెదన్.

ఇఁక శాంతింపుము రాజ! తావకమనోభీష్టమ్ము గుర్తించితిన్
సకలాశాముఖసీమ లుల్లసిలె నిష్టప్రాప్తి సంధిల్లె మా
కకలంకోదయభానుమండలమయూఖాగ్రమ్ము లోకమ్ము మ్మడిన్
వెకలించెన్ వికలమ్ముగాఁ బృథుహిమానీదుర్గమార్గమ్ములన్.

అనుపల్కుల్ సెవిసోఁకుచుండె సచివుం డాసన్నఘోశయ్యపైఁ
గనులన్ విచ్చి పరాత్పరస్మరణమున్ గావించి విప్రోత్తమున్
గని క్రీఁగన్నులనవ్వి భూధవుఁడిట్లోఁ గాల్యమ్ముఁ జేసెన్ దీర్ఘవె
న్నోఁకెనె నాపైఁ జనులం బ్రవర్తిలిరి తక్కుంగల్గువా రెల్లరున్.

తిక్తకషాయగంధిలజలమ్ములఁ గ్రుంకి
ఒడలిజిడ్డున కేవసడెడువారు
తడుపులాఱక కొంతవడి తేపట్గ్గిలోఁ
బట్టాంశుకము లాఱఁబట్టువారు
ప్రాయిరాజ కెత్తుగాన్పున కుడ్డుకుడుచుచుఁ
బాగచూరు కనులంటఁ బులుముచువారు
ఆఁకటిచిచ్చున కగ్గమై లోలోన
గొడగుచు నకనకల్ గుడుచువారు

మట్టమధ్యాహ్నమునకైన మాడ్కినంజి
మొత్త మొకట గుడారమ్ము లెత్తినారు
తీర్థయాత్రామిషన్ దిగ్విదిక్కులనక
పరిజనముతోడఁ బయనించెఁ బార్థివుండు .

ఆ దీర్ఘ దీర్ఘ ప్రయాణ మ్మొకపుడు
చుట్టాపు డైనది శుద్ధాంతమునకు
అదు గామ డైనది యనుఁగు బిడ్డలకుఁ
గూర్చుండి తృప్తిగాఁ గుడిచినారన్న !
పన్నుండి హాయిగా భాషించిరన్న !
గుంటకు గ్రుక్కెడు క్రోలినారేమొ ?
నిల్వుగాళుల సుంత నిద్రించిరేమొ ?
ఉఱుకుఁ బెర్మాళ్ళగు చోపీనాళ్లు
క్షేత్రము న్నెడ నిల్చి సేవించినారు
తీర్థము న్నెడఁ గ్రుంకి తృప్తులై నారు
స్థల పురాణమ్ముల చవిచూచి చూచి
తన్మహాత్మ్యమున కౌదల లూఁపినారు
చేసేత దానముల్ చేసి చేయించి
దివ్యలింగములన్ బ్రతిష్ఠించినారు
పిమ్మటఁ బృథుశర్మ ప్రేరేపణమున
దక్షిణ దేశ యాత్రామిషం గదలి
మధ్య మధ్యం గొన్ని మజిలీలు వదలి

* మిల మిల మెఱయు చుక్కల త్రోవ దవిలి
వింధ్య భూధర శిరోవీథుల౯ వెలి
నర్మదాంతర్జలోన్మజ్జనమ్మాడి
క్షాత్రవీర్యుని శౌర్యగాథలం బాడి
అంచ లంచలుగ బ్రహ్మావర్త మెడసి
ఆంధ్రభూమికిఁ జేరి రటుపైనఁ గదలి
దక్షిణోదధి దాట్టి దరిసించినారు
సప్త గోదావరస్థల వైభవమ్ము
తుల్య భాగా కథాదుల మేళవించు
దక్షవాటీ కథల్ తలపోసినారు
అటు పని శ్రీకాకుళాంధ్ర నాయకుని
సేవించి హంసల దీవి భావించి
నీలశృంగ మ్మింద్రకీలమ్ము దఱిసి
కడుభక్తిఁ గనకదుర్గను సంభజించి
క్రౌంచ భేదన కథా కథన ప్రసక్తిఁ
దరలి శ్రీ వైకుంఠపురము దర్శించి
తిన్నఁగా నమరావతీ ముఖమ్మై మరి
నది, నిధి గలవని ముదితాత్ము లగుచుఁ
జెత్పుర ప్రాంత కాంతారమ్ము సేరి
రమణీయ పట కుటీరములు నిర్మించి

---

* మింటి మీఁది తెలఁ గొళుకేతలు కాశీరామేశ్వరపు బాట లందురు. ఈ వృద్ధాచార మనుస్యూత మయినది.

ప్రవిమల కృష్ణాతరంగ పంక్తులను
బ్రొద్దు ప్రొద్దునఁ గ్రుంకఁబోదు రవ్వేళఁ
జూడ మూఁగెడు వారి చోద్య మేమందు
నడుగఁ బైఁబడువారి యాత్ర మేమందు

ఔను మీయూహ సత్యం బన్న దాఁక లే
దితఁడు రాజని నిర్ణయించు నొకఁడు
అయ్య లెచ్చటు వాసి రనువారి కన్నము
న్నభిషేకములకు నచ్చాడు నొకఁడు
ఆకృతులిట్టి కెంపైన లేవనువారి
ససహాసదృష్టిమై నరయునొకఁడు
ఈ వేషముల కర్థమేమన్న నేమన్న
డన్యుల వంచింప నను నొకండు
గుస్యాకోలు గొనుచు గుసగుసలాడుచు
గచ్చపెరిఁగిఁనట్లు గదియు ప్రజను
చూచివారికేమి చోద్యమ్ము గదిరెనో ?
ముక్కుమీఁద వ్రేలు మోపికొనిరి.

అవసర మెఱిఁగిన విప్ర
ప్రవరులు పృథుశస్త్ర కిటుకఁవాఱిన దని భూ
ధవు సన్నిధి కేతెంచిరి
వివిధాశీర్వచన రచన వినిభృతముఖులై.

నృపు డంతంతం గను వాఁ
డపహాస్య వచనములాడు నాత్మీయుల నాఁ
గి పదింబది నమ్రుఁడై
కృపసేయుఁ డటంచు నౌసటఁ గేల్గదియించెన్.

ఇంతలు కన్నులై మొగమదింతయి కగ్గ తదీయవృత్త మా
సాంతము విన్చి భూపతికి సర్వజనుల్ జయవెట్టిరంత భూ
కాంతుఁడు దొడ్డనాగ్రణి పకాపకనవ్వి రి పెద్దనాడు ల
త్యంత రుషాకషాయిత దృగంచలులై రపు డొక్కపెట్టునన్.

దిక్కులు పిక్కటిల్లఁ బఱతెంచె జయధ్వను లంధచోళ భూ
భుక్కుల బాహులన్ నిదుకవోవని శాసన ఖడ్గగాథలన్
న్యక్కృత బౌద్ధధర్మభజనంబుల భట్టకవీంద్రచాటు కృ
ద్వాక్కుల జృంభణంబు లరివర్గభయంకరమయ్యె నయ్యెడన్.

అది వినుఁడంచు భూమిసురుఁ డల్గుమహీపతి కాకథల్ వ్యథా
హృదయములన్ వచించి రది యిబ్బడి ముబ్బడిఁ జేసి శర్మ ప్ర
ల్లదములు పల్కుచుండఁ గృకలాసమువైచి మహాజనమ్ము లెపైఁ
బడెరి మాష్టు లయ్యదరి పాటొకనాఁటిది కాదు కాదనన్.

భట్టొకఁ డింతలోఁ గెరలిపాడె సముజ్జ్వలమార విద్యశో
ఘట్టము లంతఁబోక చటికర్మతులన్ దెగిదూయఁబట్టె న
ప్పట్టునఁ దైర్థికుల్ కలఁకనా టిరి మాష్టుల దౌష్ట్యమావఁగూ
ష్టినవారి గూబమెలివెట్టిరి మొట్టిరి నెట్టి రుద్ధతిన్.

గజగజలాడి రేవు తిరుగంబడ నేరమిఁ గంచెకొక్కఁడై
గుజగుజవోయె శర్మ కనుగొల్కుల నెత్రుసెరల్ ఘటించి నాఁ
డజముఖుఁ డేమిసేయఁగలఁ డల్గ మహీపతి యాజ్ఞ దొడ్డన
వ్రజ పెరరేఁగి బట్టు మెడవట్టి బడల్పడఁ గొట్టి కట్టినన్.

వెక్కుచుఁ బట్టెను నుగ్వాలు
గ్రక్కుచుఁ జేయెత్తి మ్రొక్కి కావరె యనుచున్
బిక్క మొగంబున నాలుక
గ్రుక్కెడు సవ్వంది మేనఁ గుక్కచ్చులిడన్.

చూచి మాస్త్రీలు తిన్నఁగా నూఁగి రవల
బాదనాయఁకు డను గడ్డపలుగు వంచి
బట్టుమెడఁ జుట్టి యెట్టిదై వమ్ము వినునో ?
తగు నడన్ మొఱలిడుమంచుఁ దఱిమి పలుక.

కదలె మహోత్సుకుం డుత్తరముఖమ్ముగఁ బొట్రిలు కాళ్లతోఁ గడల్
చెదరిన పాగతోఁ జెమటచిత్తడితోఁ బహు దీనవృత్తితో
మదమణఁగారె నెమ్మనికి మంచిది కాదని యింక నేమిటో
వదరిరి వారువీరు బడవల్పిడి వాదమొనర్చి రుచ్చిలిన్.

అల్లుగాల్లా

చతుర్థఖండము

ఎక్కడి నీలివార్తలరా! నిగూఢమ్ముగ జందెపోగులలో
బొక్కినవంత పేపకడ భూపతి కొల్లాయి గూడెచాయలం
దొక్కని బిల్వంబంచి సమిష్టాచిత్తముల్ పచరించికోపముగ
బుక్కిటం జిందెబల్క గలుగోయి సభాస్థలి గ్రక్కతిల్లగ.

తేరకు చేరమేసి వినయించెద హారతి కొట్టి కొట్టుచున్
దూలుతురా! పరాయుపౌర ద్రోహికి వృత్తి తులాచరించిరన్
సైరణ సేతురా? మలచజాతి తెపోని? స్వజాతి మాత్రమే
తీరున కంగవించి పడతెంతురా? పుక్కిన నావి కల్గిన.

ఎవరో త్రైరికు తేగపెంచినంటు? పోనీ వారితో గయ్యాపు
దవులమ్మేల? యొప్పుడిట్టిది తటస్థమైన యుద్ధాన్నమై
చివరంటగ జెగ బంటుపై ముసుగ [illegible] నకస్థులు బాయుటకో
శవయజ్ఞమ్ముగ దేల్చుటల్లు సభాస్థానమ్ము సాత్తెంతురా?

అనిననామాష్ణలు మహస్సహస్రము డిగి నచ్చె మోము లల్లల్లవం
చిన నాగుబ్బగశేఁగి ఘోషక్రమము హాసిపుప్రసాదముల కెంపఱో
మునుముకాలకోత్తముఁ బెట్టలపను మూలల్ మొత్తినట్లున్నవం
తనభట్టుని డెవని మోఁచనోంపుఁ భయమఁ నిల్చి కేళ్లోడ్చినన్.

గుబగుబలాడి కొల్వునహారుహమటుల్ కలగుంచు వడ్డ దం
డుబికిన శబ్దవిప్లవమునుండి ప్రశాంతి తరంగమాలికల్
ప్రబలిన వంచలో వెఱఁగుపాటు పైన విచార మంతలో
దిబురులు మెండుకున్న పతి దేశముకై సభ నల్వాలంకులన్.

పైకిఁ బతాకహస్త మొగిఁబట్టి నృపాలకుఁ డాదరాద్భుత
శ్రీకమనీయ దృష్టులటు చేర్చిన భట్టుఁడు మోఁకరిల్లి రా
జూఁకొనవాకొనన్ [illegible]త్తమ! యావొపులాడివచ్చితిన్
మీ కొలువెంత చల్లనిదొ? మేలొడఁగూడిన దింతవట్టునన్.

ఈ మహిత ప్రపంచమున నింపుకన్ భవదిద్ధ శౌర్య గీ
తామృత పాన మత్త [illegible]ఖిలాంధ్ర ధరాతలముగ్రదైవత
గ్రామణినై నఁ గైకొనదు గాన మునుమ్ దెగి పాడినాఁడ నా
స్వాముల దీపనంబు లెవసల్కెడు తేమనసేర్తు భూవరా!

ఇతఁడశే చోడరాజేంద్ర సంస్థాన వి
ద్వాంసుఁ డేమాబ్రహ్మపర్చనమ్మ!
మొగమాఁట నాటకమున్నమకైన దీనుమ్యాఁ
గొలిసంపమహాన్న దే గొప్పతనము

శ్రీవారి భిక్ష గ్రాసించి నోరమ్ముకొ
న్నాఁడిట్టి మలప లేనాఁడు లేరు
పాషండ గుణ గాన పక్షపాతి మదంబు
తలకెక్కి కక్కస మొలుకఁబోయు,

పక్షి వాగినట్లు పడిపోవు సస్యాల
సరకు సేయఁ డితని జతనమేమి ?
బండకొయ్య వ్రేయఁ బట్టి తెండని పంచి
తొడిగి రినుపతొడవు మెడ దునుంగ .

కడకు నాస్థితి పులినోటి కండ యయ్యె
" బ్రదుకు జీవుఁడ " యని బైటఁ బడితి నప్పు
డొడలు సెడుటేమి ? ప్రాణమున్ నీఁగుకుడిచెఁ
జేఁదు మేసిన పసరమై చెడితి నన్న

కాలాహి వోలె నటుతన్
వ్రేలు ఖనిత్రమ్ము నూడఁబెఱికించి నృపుం
డాలోకనారుణద్యుతు
లోలగ ముట్టూఁత లూఁప నూర్చి వచించున్ .

ఏల వగచెదు ధూర్తు లిటేల వచ్చి
రెవ్వ రలుసిచ్చి రాంతర్య మెఱిఁగి రెట్లు
ధవళ శంఖ మహారాజు దర్శితారి
ప్రాణ మానాపహరణ ప్రవీణుఁ డనరె ?

కథ

బట్టు
అంటి మంటిమి దాని కింతయ్యె నధిప !
మన మహాత్ములలో విభీషణులు గలరు
క్రించులకు నింటిగుట్టు వట్టించినారు
చిట్టచివరకు లంకకుఁ జేటువాడమె .

పాడి రాడిరి బ్రాహ్మణప్రవరు లెల్ల
నన్న పాపానఁ బోఁ డొక్కఁడైన నందుఁ
ద్వ్యగ్గుణము లింత తడవిన దంగగొట్టి
రిట్టి యసహాన బుద్ధు లెందేనిఁ గలరె ?

కలఁతలకు నెల్లఁ బృథుశర్మ కారణంబు
మింటఁబెట్టిన దీపమై మిడిసిపడియె
నన నదెట్లను నరపతి కను నతండు
మతకలహ మింతకుం దెచ్చె మనుజనాథ !

చేదినాథుఁడంట జితకాశి యననొప్పు
నతని మంత్రి దొడ్డనాభిదుండు
వానికొడుకు లున్న వా రెనుపోతులు
కొండతోడ మాఱుకొనఁ గలారు .

మ్లేచ్ఛధాటి కోడి మేదిని విడనాడి
తీర్థములకు బయలుదేరి రంట
అందుఁ జిత్రమేమిటందురా శాఠ్యమ్ము
బ్రహ్మకైన నంతుపట్టదెందు .

కార్తవీర్యాని పాప సంకటము లంటి
తన్ని వృత్తికి దైన్యశస్త్రములు దాల్చి
తీర్థములఁ బ్రుంకులిడి నెగడెంచిరట లవె ;
ధూడగర్జ్జికి బాఁకెక్కుచురె ? నృపాల !

పైఁగ నియమ మొందు పాటించి రని విందు
నుడువు లెచట వెల్లవడునో యపల
సిర నివాస మేపవఱచుకో నెంచినా
పెట్టి నిష్ఠయముత్రి లెయుఁగుఁ దనుము .

చోద్య మొసంగి తీచ్ఛ్యపడు చోడనృపాలున కెక్కఁబల్కు నే
విద్యలు సేర్వకీ నృలత వేషములన్ ఘటియింప నేర్తురా ?
మాద్యదిభమ్ము త్రై పిలుకువార్ప్యఁ గనుగొంచుదురా ? శతాత్ములే
యుష్యానుముల్ ఎలంచిన జటాపటలమ్ము త్రైలాగాఁ గనంబడున్ .

బుద్ధ జయంతితోడ మతిశోభిత పతాకము బుట్టరాని దు
ర్బుద్ధులు పుట్టియుండునని ప్రబుద్ధుని నప్పటి కంపియుండు న
య్యుద్ధతుఁడందుఁబోయి విజయోద్ధరులం గొనివచ్చియుండు నీ
పద్ధతి అశోక్ల రోఁకళులః బాడినదే గద? యార్యజాతికిన్ .

వలను నెఱుంగక యశ్యమునివంటి విజేతయు నైత మెన్ని గుం
డెల నీటు కాలు వెట్టెను. కడింది మగండగు గాక యాతఁడిం
దలఁతుఁ బోదురే పటుదృప్తై తెగఁజూతునంగాక నెత్రుతే
రులు ప్రవహింపకెంత పిసరున్ గబళింపఁగలేరు ముష్కరుల్ .

అన్న మాష్టీల కుడుకెక్కి విప్పవించి
రీటి బాపఁటం తుదకిట్లు నోటఁ జొచ్చి
మూఁడి ఇట్టినటన్న ఫ్రాజాడ తెలిసె
నేని గృహ్స్థ బలి దీయమే నృపాల!

తప్పి జారి పఁ దేనున్న జంగిఁటం
రిమ్ముగఁ గలచేనిఁ కగు వష్ణి దఁబన్మెసమిఁడు
తాటలోఁటె చెద నుని కాలుఁ ద్రప్పుచుండఁ
ద్వారమునయందుఁ గలకల ధ్వాను లెసంగె.

కొలు వులికిపడియె బట్టు
ల్లల నుడికెఁ నృపతి సాభిలాషుఁడయ్యెఁ
నిలువుఁ జెమ్మట దొరఁగఁ
బలువొపయి వచ్చి ద్వారపాలకుఁ డనియెఁ.

అవధారు దేవ! సర్వ
వ్యవహారము తల్లక్రిందులైనది శత్రుల్
సివమెక్కి రాజవీథులఁ
గవసిరి వెఱపుట్టి ప్రజ కకావికలయ్యెఁ.

పెడదిరిగిన ఱెక్కలు బా
రెడు బొమ్ములు జంగకాళ్లు లేనుఁగు మెడలా
నడగొండలకుం బెట్టని
తొడవులు కిమ్మన్న బ్రతుకుదురె మాబోఁటుల్.

తమలో వితండవాదములు పెంతురదేమొ?
పరులు నోరెత్తిన బ్రతుకనీరు
వెరపుమైఁ జెవిచెవి గలిపికొందు రదేమొ?
చూపఱ నరగంటఁ జూడనీరు
తలవాయఁ బచ్చిబూతులఁ దూలెద రదేమొ?
సణగువారల బాటు సాగనీరు
క్రించులఁబిల్చి పాడించుకొందు రదేమొ?
బట్టువారలఁ జెలకట్టనీరు
భటు లదేమిటన్న బాహాప్ఫళించిరి
మిమ్ముఁ బొగడువారిఁ గ్రుమ్మివిడిచి
రేమి సెప్పవాఁడ నిటు దాడివెట్టినా
రరుగొ? ప్రాంగణమ్ము దటిసినారు.

త్రోఁచినడతు రుగ్రదూతల భ్రాతల
జన్ని విడిచె నల్గు జనవరుండు
ప్రభువు చిత్తమంచుఁ బనివిను నంతలో
జోదు లోకటఁ గొల్వు సొచ్చినారు.

కడలు గ్రక్కతిల్లఁ నడచువా రల్లంత
పుడమి పతికి మ్రొక్కి రెడముచేతఁ
బిదపఁ బేరువాడి పేరోలగమ్మెల్ల
విస్తుపోవ నిట్లు వినిచినారు.

రాజేంద్ర! యాంధ్ర ధరా రాజ్యలక్ష్మి
నీ బాహుశయ్యపై నిదుర గూరినది
విమతులు నీ యుద్ధ విజయ చిహ్నములు
గౌరవప్రదములుగై సేతు రెపుడు
నిరుపమానంబైన నీ చరిత్రంబు
హారి దష్టకమున యం దవఘళించినది
నినుఁ బాడి యాడక నిదురపో రంధ్రు
లెంద రాంధ్రావని నేల లేదిట్టి
యనవగీత చరిత్రులం దొక్కఁడున్నె!
నీ ప్రాపు వడయక నెగడ దిందొకటి
అగుట నీ యాశ్రయ మర్థిఁ గోరితిమి
కుటిల వర్తను లింతకుం దెచ్చినారు
బౌద్ధుల నుసికొల్పి బాధించినారు
భట్టుల నెసకొల్పి పరమ నైష్ఠికుల
నరువుగా దుర్భాష లాడించినారు
తీర్థయాత్రల కేగుదెంచు మాకిట్టి
మత కక్ష లేల? దుర్మానంబు లేల!
మనవి చేయుటకుగా మారాజు పంచె
మందలించితి రయా! మరియాద దక్క
తల మీఱి నడచిన మలప భట్టునకు
మెడ త్రుంగ నొక యిన్పతొడవు వెట్టితిమి
కడకుఁ బ్రాణములతో విడిచి పుచ్చితిమి

కోటి జన్మాలకేని గుర్తుండఁ గలదు
మాష్టీలచే శాంతమాలోచనాల లేదలి
మమ్ము మాన ... మ్ము గైకొనక
తమ కేడు ... చిన దే.
వలెనేనిఁ కొయిపాడఁగలను రమ్మనుఁడు
తలఁచినఁ చే యెత్తి తొలఁగ పొమ్మనుఁడు
పేమణి హనుమ ... బిరుదు లూడ్పించి
చౌహత్త మల్లుని శౌర్యమ్ము ...
పచరింతు మాత్మీయ పౌరుషాధికము
ప్రకటింతు ... ప్రజ్ఞాధికమ్ము
మిమ్ముఁ గైకొనకింత మేరఁబోయితిమి
శూరులొక్కొక్కరిడిఁ జొరఁబారఁ ... నఁ
జొచ్చి ప్రాణములతో సురిఁగి పో రెందు
నేలిన వారెట్టి కొలుఁగకున్నారె ?
మనవి ప్ర... యొకము
ఈ రెంటఁ ... మే క్లెప్పటి చుకొని
అంత పెట్టించి ... చెదము
నేఁటికి నష్టు మం చేటు మొగాల
విసవిస నడచి రా చిత్రాగ్రగణ్యు
లంతలో మాష్టీల హాగ్రహమ్మొసఁగి
బాహాప్ఫాలించి భూపతివంకఁ జూచి
ముందెడ చే యెత్తి మ్రొక్కినందులకుఁ

దక్కరాగ్రహమ్ములఁ లేఖిని పదనుపడఁ
గొంచక కొలుచు సత్త్వమెల్లఁ జూపఁ
గలువోవ నారిపంతలు వెరపకలయు
వాచవు లెడలఁగా వాఁగినంపులసు
కొండనాలుక లంటఁ గోయింపవలయు
తమరాజ టరిది పెత్తనగాఁడు బలతేఁడు
ఈవలనం బేదలేలుచున్నాఁడె ?
తమ్ము గ్రైకొనకున్న దండించునంట
ఇచట దక్కవదిన్న దేశ్యాఁపుచెవుఁడ !
ఒకయూరి కాఁపు వేరొకయూరి వెట్టి
పరదేశికే యింత పౌరుషమున్న
మాదృశులకు నెంత మాత్రముండు
నీయుపతాఁపుల పెపె లెట్లు సైఁ ?
బోటుబంట్లును శాపము జేసి గెల్చుటకు
నుట్టిగట్టుకొని యిటు దూకుచుంట
మథిప ! చూతుమేల ? మానక పెట్టింపుఁ
డా దలల్ వ్రేసెదమని పండ్లు గొఱికి
కలవింకముల వీడ్చి కాల్ద్రివ్వునెడల
ఆగడమేమిచెప్ప ? అవి యబ్బులు వీరుల ఫాలపట్టికా
భాగములందు వ్రాలి చిద్రుపల్ వడఁగా బొడిచె కదదాస్యముల్
జేగురుముద్దలైనఁ నెడ చేఁగొని సేవఁ దాచి రాయెంబోఁ
గాఁగల కార్యమిట్టి దెయెడఁ గాపన నోరువ రుగ్రకోపనుల్.

సశేషం -

అప్పుడు గొంకరాజుహృదయమ్మునఁ గొంకియుఁ బైకిమాత్రమి
ట్లొప్పమి సంఘటిల్లుటకు నోర్వక మాష్టుల నొత్తిపల్కె మా
చెప్పెడిదేమికద్దు వివశీకృత చిత్తులు ధర్మనిర్ణయం
బొప్పరు పిన్నపెద్దలన రుద్ధతులై తెగఁజూతు రెల్లెడన్.

అన్న మాష్టులు తలవంపులైన వంచుఁ
బిచుకలం జంపు తులువల పీచఁమడఁప
బ్రతిన వట్టితి మింక మా బ్రదుకు లేల
తల తెగియుఁ దోఁక బ్రతుకు ఎందులకుఁ గాను.

పొగడ దండవెట్టి పొడిపింతురో లేక
పోడి గొందురో వివాద మేల?
ప్రాణపణము తోడి పందెమ్మ సఖు మనుఁ
జెట్టిఁ డైనఁ గన్ను గొట్టఁగలము.

రాజు

మేర మీఱు టెంతవారికిఁ గూడదు
గర్వగంధ మింత గాన మెందు
మా ప్రదేశ మేమి? మా పుర మ్మెడ సొచ్చి
వెఱపు దక్కి జబ్బ చఱతురయ్య?

ఇట్లు వచియింపుఁ డని పంచెనే విభుండు
పోటిని గెలుచుట కంచెఁ గాఁబోలు నతఁడు
కాని చెయి చేసికొను బుద్ధి కలదయేని
మేము వెట్టిన యాంక్షకు మీఱరాదు.

మీమీ జయాపజయములు
మా మర్యాదలకుఁ దీపమానము లంటన్
మీ మానవేంద్రుఁ డోడ్కొని
కామకరండంతఁ దేలఁగల దఖిలమ్మున్.

అనుటయు వారురక్తముఖు లన్నిటికేము గలార మింత మా
జనపతి తోడటన్న నృపసత్తముఁ డిట్లను మీరు మాష్టులన్
జెనకిన వారు మీ పతికి సేవలొనర్తురు వారలోడిరే
యనుగువిభుండు బాంధవసమన్వితుఁడై మముఁగొల్వఁగావలెన్.

కలవింకలఁ బోరిగొని నం
దులకున్ సిగలంటఁ దఱుగుదురు మాష్టులు మీ
కలబిరుదు లూడ్చి వారలఁ
గొలువవలెన్ బాసదప్పఁగూడ దెపైనన్.

దూతలు

మీరనినంతకున్ దగుదునే నృపచంద్రమ! చెట్టఁబట్ట వా
ర్యారులవల్ల లాభమొనగూడమ మా దొర విన్నపమ్మొక
స్ఫూరక పందెముల్ చఱచుటొప్పదు మీరు జయింతు రేని మీ
కోరినయట్లొనర్పుటకుఁ గొంకము మే మొకవేళ గెల్చినన్.

మీ సుతనిచ్చి మా యనుగు మేదినిభర్తకు కొంత గూర్చుఁడ
ర్ధాసనమిచ్చి మన్నుఁ డఖిలాంధ్ర ధరాతలవైభవప్రభా
భాసురకీర్తివై పడుపుఁబన్నిదముల్ పచరింతురే? ప్రశం
సా సముపేతవర్తనకెసంగు మహాభుజులింత మెత్తురే?

చోడగాంకని కిది చోద్యమ్ముగాఁ దోఁచి
కొంత తలఁపులోన గ్రుక్కి క్రుక్కి
ఎట్లు తెగక తుదకనిష్టమ్ము సూచింప
మాష్టులీడఁబోక మల్ల బడిరి.

సభకు నాడలు వెఱఁగి సమ్మతించినతోన
బట్టువాని కఱక పండ్లుపులిసె
సురిఁగిపోవఁ దలఁకి చోడుండు తలయూఁపె
నంతలోన సభ సమాప్తమయ్యె.

మఱునాఁడు చాటఁబంచిరి
పురమున నివ్వార్త విన్న పురుషులు స్త్రీలున్
పరువడి జనుదెంచిరి క్రి
క్కిఱిసిరి యక్కట కటాల క్రిందన్ మీఁదన్.

వేరు వేరఁ బేరు పేర నిర్వుర కిర్వు
రధిపునాజ్ఞ నిలిపి రవల నివలఁ
గాలనిర్ణయ ప్రకారమ్ము నిర్ణేత
లొండొరులను విడిచి రుద్ధవిడిన.

జనము లొత్తగిల్లి చప్పట్లు చఱచిన
నుచ్చలికిఁ బొగడ్త లుప్పతిల్లె
మాష్టు లాడియ మిన్ను మన్నేక మైనది
ఇద్దరు లాడియఁ బ్రాఁ మీాల కఱచె.

వారెవా? పెదమాష్టి వంటిఁ డున్నాఁడయా?
తోరహత్తము సూపి త్రోచి విడిచె
చినమాష్టి తక్కువ దినెనేమి? సీసక
మ్మున నుప్పళించి బొమ్మలు వగిల్చె
బ్రహ్మనాయం డటే పైకెత్తి పెదమాష్టి
సడుగులు వడ నేల కడిచినాఁడు
పేర్నిడటే వాని పెదతల కీలూడ
చిన మాష్టి కోలెమ్మ తునిసినాఁడు

పాప మన్నన్న? మాష్టీలు బ్రదుకు టరిది
ముక్కునన్ నోట నెత్తుఱు గ్రక్కి-రదిగో?
కాలు సేతులు దేలి వగర్పు సాగెఁ
గొంప మునిఁగిన దని ప్రజ గొల్లుమనియె.

వేత్రహస్తులు జడిసి పిర్యాదు సేయఁ
దెరలి పాయలు పాయలై విరిగె గుంపు
కత్తితో వ్రేయఁ డది పరీక్షకె సుమండి
భూపతి మొగాన నెత్తురు బొట్టు లేదు.

ఒక డగ్గింపఁడె? మల్లువారలఁ దదుద్యోగమ్ము లేమందుఁ గొం
డకు మోటించు నెడన్ దలల్ వగులకుండ న్నేర్చునే? నీచు లు
త్పుకుల న్మెచ్చరు మెచ్చువారలహాసి శేచ్ వారిమెప్పింప దా
తకుఁ గాదాతని తాత్కైన వశమా? తానెంత వాఁడైననున్.

> పొగడకున్న వారి పుట్టి మునిఁగె నేమి?
> పోస స్తుతికి కవులు కొలువ నేల?
> సత్ప్రసిద్ధిఁ దక్కు గుణాఢ్యు గ్రహించెదు
> ఒసఁగు నైత మెచ్చుదనకుఁ బోవు.

వారి వీరములన్ గణించక భుజావష్టంభ సంరంభమే
పారన్ భూపతి మ్రోలకుం జని నమోవాకమ్ము లర్పించినన్
స్మేరాంకూరము లుల్లసిల్ల నృపుఁ డాశ్లేషించి న ట్లద్భుతో
దార ప్రేమ వెలార్చినట్లు తమహస్తస్పర్శ గావించినన్.

> మాద్యదిభ రేఖఁ బొల్చు నమ్మానధను లు
> దాత్త భంగిఁ బ్రవర్తించి రలబలమ్ము
> లడఁగినంతన చతురంతయానములను
> మువ్వురు సుగాంగ ప్రాసాదముకడకుఁ జనిరి.

> పవలు దివ్వటు లవ్వల నివల వెలుఁగ
> నవ్యకర్పూర నీరాజనమ్ము లొసఁగ
> నడవలం బడుగడుగునను మడుఁగు లొత్త
> విస్మయము మొసఁగ నడచి రా వీరవరులు.

అలుగురాజు

పంచమ ఖండము

అంతటఁ జోడగొంక నృపుఁ డాంతఃప్రకారము తప్ప కల్గు భూ
కాంతుని బిల్వఁబంచి తన కన్న కుమారిక నిచ్చి పెళ్లినా
డెంతయుఁ బ్రీతితోడఁ జదివించెఁ దదీయ వివాహ మంగళం
బెంతని సంస్తుతింతు మటు లిప్పటికైనవి చూడ మేమెడన్.

అరణము పేర నల్గు వసుధాధిపుఁ డుబ్బున నొందు రెండు వ
త్సరములపాటు మాతుల నిశాంతమునన్ నివసించి నిత్యమ
ప్పరిసరసీమలన్ జలధిభంగములం దసివార్బయళ్ళగాఁ
దిరిగె నమాత్య బాంధవ సతీ జన సంగతుఁడై ప్రశాంతుఁడై.

వీరవసంతముల్ నెఱప విస్తృత భూముల కాసఁజేసి గం
భీరపయోధితీర పృథివీస్థల శీకర వాఃపూర కా
సార సమీర వార పరిచాలన చారిమ చాపలంబులన్
గోరి వసించె నల్గునృపకుంజరు డప్పటి కోడరేవునన్.

పాల గులాబివన్నె గల పట్టుల నేరిచి ధర్మసత్ర దే
వాలయ దీర్ఘికావన సమంచిత పత్తనముల్ సృజించెన
య్యాళు లడంగినన్ గుణుతు లున్నవి పెక్కువుడైనం దద్యశో
మూలకముల్ విదగ్ధజన మోహకముల్ గలవెన్నొ గ్రామముల్.

శీలమాంబ పేర జేరాల పేరాల
పేరిసీని పేర వెలసె నంచుఁ
దజ్ఞులైన కోవిద గ్రామ వృద్ధులు
చెలఁగి కట్టుకథలఁ జెప్పుచుండ్రు.

నీరిచట నెలకొన్నన్
భూరమణుని చెంత నింకఁ బుట్టుగతులు లే
వూరా పేరా! మన కని
భీరులు పితలాలుకములు వెట్టిరి పెలుచన్.

గొంక నృపతి భావుసఁడు బుద్ధరా జందు
కర్జ మెఱిఁగి గజ్జె గట్టినాఁడు
కొంతవఱకు మంత్రి కొమ్మన్న మూలాన
నాటు కట్టమన్న దల్పులకును.

వైదిక ధర్మమార్గమున వర్తిలు కొమ్మన బౌద్ధధర్మ వి
చ్ఛేదన మాచరించుటకుఁ జేసిన యత్నము లెన్నిగావు రా
జాదరణమ్ము పెంపెసఁగ మతాంతరు లెవ్వరుఁగూడ బౌద్ధమున్
గాదన నోడి రక్కుతనఁ గంఠమువట్టె నమాత్యమౌళికిన్.

మన పృథుశర్మ కొమ్మనకుమాత్రము ప్రాణసహాసుఁడాతఁ డీ
తనికడ గూఢవృత్తిఁ బరతంత్ర విశేషసకర్మకాండ మ
ల్లన గ్రహించువాఁడలఁతులంజను నేఁ తన కెంతో కూర్చువాఁ
డనుగు నృపుండు బౌద్ధునకు నల్లుఁడనన్ విని యెట్టులోర్చునో!

నాఁ డది పూర్ణిమా నిశ మనస్విని కొమ్మనపత్ని ముందువా
నీడ బరుండి వ్రేళుల గణించుచుఁ బ్రక్కల కొత్తగిల్లుచున్
వీడియ మింపుగా కదర వ్రేయుచుఁ జేటిక నోరవాఁకిటన్
జూడికి నిల్పి సందుగనఁ జూచు నదేపనిగాఁ బదిం బదిన్ .

వెన్నల వెల్లిం దేలెడు
సన్నని జాబిల్లి పడవ చందమ్మునఁ గొ
మ్మన్న గృహద్వారము దెస
కు న్నడచెన్ ముసుఁ గొకండు కొండొక వడికిన్ .

వచ్చుటె తడవుగ వాఁకిట
నెచ్చెలి వైదొలఁగె నవల నిభృతకరంబై
వచ్చిన వ్యక్తి సరాసరిఁ
జొచ్చె నడవ కంత నవ్వు చూపులు వొలయన్ .

కొమ్మన మంత్రి సతీమణి
ర మ్మని చేసన్న చేసి రాజ్యశ్రీ ? యీ
కమ్మని వెన్నెల నీ కొక
పొ మ్మైనది లేక యుందుఁ జోరశక్యమ్మా ?

రాజ్యశ్రీ

అపును రాజవీధి నభిసారికాశంక
వోడమి భటులు విడిచి పుచ్చి రందు
నవహిమావకుంఠనము సాంద్రచంద్రిక
జాడఁ దెలియనీక సాయపడియె.

ఎన్ని పడక తప్ప దీశ్వరుఁ డున్నచో
దోసకారులకును తోడుపడును
అతని కతన లోక మంతయు మఱచితి
నెప్పు డవసరములు దప్పనైతి.

కొమ్మన పత్ని

ఇపు డేల? దూలవగ చెదు
కపురపువిడె మిచ్చినాఁడె కాదనవలదా?
కృపఁ గలఁ డని మురిసితివే
నెప మిడియెద వతని కింత నేరుపు గలదే?

ఇంత దెలుప వచ్చితే క్రొత్త విషయమ్ము
త్రవ్వి తెత్తు వంచుఁ దలఁచుచుంటి
సరిగ నతఁడు వోయి సంవత్సరం బాయె
బౌద్ధ గురుపదమ్ము వడసె ననరె?

పైడంత పాపసానికిఁ
తోడం బుట్టువవు నీకుఁ దోఁపదె? బాపం
డూడని బాడెడి వాఁడో
పోడుములం గరఁగి ప్రొద్దు పుచ్చెడి వాఁడో?

అనుచునుండఁ గొమ్మనామాత్యుఁ డరుదెంచి
శర్మ మాటెగా? విచారమేల?
మూఁడు ప్రొద్దు లాయె మొనగాఁడు గతియించి
శవ పరీక్ష నేఁడు జరుపఁ గలరు.

రా రం డని వా రిర్వుర
నూరార్చుచు లోని కరిగి యొండొండ సమూ
హారతి నూర్చుచు వారిన్
జేరం జని చెవులు గఱచి చెప్పె నదేమో?

అప్పు డప్పుడ గొల్లు మన్నది కొమ్మన్న
యిలు నలుమూలల నేర్చిసట్లు
తమ్ముఁడా! నిను మతాంతరు లెంతకుం దెచ్చి
రని మంత్రి పత్ని యల్లాడఁ దొడఁగె
దైవమా! యని నేలఁ దల మోఁదుకొంచు రా
జ్యశ్రీ పదింబది నలవటించు
నిశ్చేష్టుఁడై వేఁడి నిట్టూర్పు విడుచుచుఁ
గొమ్మన్న కన్నీరు గ్రుక్కుకొనియె

అంతు దెలియని సత్కీర్తి లొందు రనిరి
తక్కుగల పరివారమున్ త్రొక్కులాడె
నిరుగు పొరుగు గొక్కపరి మూఁగె నేమిచెప్ప
నొక్క కొలికికి వచ్చె వారున్నవాడ.

తెలవాఱు సరికి రాచన
గళులన్ కొమ్మన్న దుఃఖగాథలు చిలవల్
పలవలుగాఁ బొక్కిన భూ
తలపతి తనుఁ బిల్వఁ బంచె దక్ష్యం బడుగన్.

కొమ్మన్న కన్నులు చెమ్మగిల్లినను
ధీరత వాటించి తెప్పిరిల్లి పల్కె
ఓ గొంకరాజేంద్ర! భోగ భాగ్యముల
నేలోటు లేదు మీ పాలిత ప్రజకు
కలకాల మితర యోగక్షేమములకు
ప్రత్యక్ష దైవమై ప్రభవించినార
లడిగి నారలు గాన నొడువు చున్నాఁడ
సంతాన మిహపర సాధక మ్మందు
రందులకు న్వాలి నైపెన దీజన్మ
మా మామ చిక్కయామాత్యులిం తెఱిఁగి
తన ముద్దు కొడుకును బనిచె మాకడకుఁ
జిననాఁటి నుండి నా శిక్షలం బెరిఁగి
ఆతఁ డింతై యంతయై తుట్టతుదకు

బౌద్ధులం గలిసె మూర్ఖైఁ గాలా ద్రవ్వఁ
బ్రీతిమైఁ గస్మైఁ జెంచినందులకుఁ
జూచి చూడక యుల్ల ద్రోచి పెట్టితిమి
పీఠాధిపతి యయి పెద్దకాలమున్న
అమరావతీ చైత్యకాధిపత్యమున
బౌద్ధ ధర్మములం బ్రపంచించినాఁడు
మాశరశ్రీ యను మాజు పేరొంది
ఈపాంగ్యమున యుండె యేడాది నుండి
పలుమాఱు మీ సన్నుతుల నందినాఁడు
ఘటకు లైనను గాలగతిఁ ద్రోవలేరు
మొన మొన్న నిర్యాణమును జెందె నాతఁ
డవసాన కాలమం దాత్మ శిష్యులను
తన ముద్దు సెల్లింపుఁ డని వేడెనంట
ఏమియు లేదింత కీ కళేబరము
పెంచిన వారి కర్పించినన్ జాలుఁ
జేసేత నను మన్న సేతు రావారె
పెంచిన నేరమ్ము పెకఁబాయు వెందు
నటులైన నీచైత్యకారామ మందు
హాయిగాఁ గను మూతు నని నిర్వచించి
తనువు చాలించి నాఁ డని విందు మధిప !
ఆతఁడు పూర్వాశ్ర మంబున యందుఁ
జేడియ నొకరిలెఁ జేపట్టినాఁడు

మత భేదములచేఁ గలఁత లెన్నొ గూరి
ఎడసిరి నేఁటి కాపడఁతి దుఃఖమ్ము
చూడ లేకున్నాము సోదరి సావయుఁ
గడముట్ట కున్నది గాన నా సుకృతి
శవము నర్పించినఁ జాలు మా కన్న

అంత పిని విని బుద్ధ రాజాగ్రహమున
సవసధాభ్యంతరమ్మున యందు నుండి
దగ్గి నకిలించి కఁబమ్ము దట్టి వికువ
రా జొకించుక సంశయగ్రస్తుఁ డగుచు.

ఎల్లవాఁటఁకును నీవు మేమైయుండ
దీని కింత పెనఁగ దేనికందు
మయ్యానఘుఁడు మీకు నాత్మబాంధవుఁ డని
ఎన్నఁడేనిఁ జెప్ప రింతదనుక.

మంచి దైన నేమి ? మాధ్యాహ్నికంబులు
దీర్చి రండు కొల్వు దీర్తమవల
మానసీయు లిట్లు మఱుఁగ రాదన నాతఁ
డాస లుడిగి సెలవు దీసికొనియె.

బావ గొంకనృపతి పజ్జకు నేతెంచి
బుద్ధరాజు కనలు పుట్టఁబలుకఁ
పరమ సిపుణులైన బౌద్ధపదాచార్యు
లిట్టి ఘట్ట మన్వయింపవలయు.

చిక్కన బిడ్డ నిచ్చెనని చెప్ప నశం డెవుడిచ్చె సీతఁ డే
మక్కువఁ దెచ్చి పెంచెఁ దనమంతన మెన్నఁడు నేర్పెనైనన
య్యుక్కివుఁ డెందుఁబోయె నవుడూఱట యొల్లఘటిల్లె నిప్పుడీ
కక్కస మేలవచ్చె మొనగాఁ డిటెఁ డెంతయులేఁదు చూడఁగన్.

ఒకయేడాదటు మీబహూకృతుల నెన్నో పొందినాఁడన్న మా
టక శంకాన్వితమయ్యె మానస మెడాటంబొంత గుర్తింపమా?
అకలంక స్థిరచిత్తుఁడైన మనుజుం డన్య ప్రభావాదులన్
బ్రకటింపంగమకించు నెవ్వఁడిటు సంభావింపఁ డాత్మీయులన్.

తనకున్ బౌద్ధము నచ్చకున్న మన కాతంకంబులే దాతఁ డీ
మన నెన్నాళ్లని యిష్టతాంతరులఁగొల్చున్ మంత్రిచిక్కన్న బి
డ్డను గైకొన్నది మాటమాత్రమనినాఁడా? పోనితాఁజెప్పకు
న్ననులోకుల్ గమనింపరా? యిదికుతంత్రంబంచు భావించెదన్.

అలుగుక్ష్మాపతిఁగొల్చు భూమిసురుఁ డేడాదైఁ దాదేనియున్
దలసూపం డతఁ డేమఁబోయెనొ? యథార్థంబించుకంతైన నె
వ్వలనన్ దేల దిటీవలన్ బరులు సెప్పన్ వింటిఁ గృష్ణానదీ
జలభంగమ్ములఁ దేలఁ దచ్ఛవపరీక్షం జేసి రండ్రెందఱో.

ఆ దుష్టుండిటు దుష్ప్రచారములఁ జేయంబోలు వన్నిచుఁ డిం
దేదుర్బోధలు సేయకెందఱను బైకెక్కింప కేమాను? మ
ర్యాదాదూరుల కాత్మహత్య సుకరం బౌపాటి ధైర్యమ్ము క
ద్దా? దుర్జాతి నశింప దన్యహనన వ్యాపారపారీణమై.

మిము నానాఁ[illegible] గాల్చి[illegible] [illegible] ! మాశర శ్రీశివ
ట్టము గట్టించితి [illegible] జనచేష్ట[illegible]మాసిసన్ మాతుమా
త్రము లోలో [illegible] త్త్వార్వ్యభా
గములన్ నిచ్చలు [illegible] చేసె నేదేనగున్.

అనుమానించు[illegible] శ్రీరసా
యన సేవాఫలి[illegible] [illegible]ంపొందె మో
మునమచ్చల్ [illegible] నేత్రముల [illegible]దాలొందె నే
మని శంకింతుము [illegible] మహ[illegible] మెప్పాటిదో?

తన నిర్యాణ సమ[illegible] చో[illegible] [illegible] లూహించి ర
ప్పని బ్రహ్మ[illegible] భు[illegible]ంబ[illegible]క్రమిం
గి నీరీహుండయి [illegible] డుష్ట[illegible] ఘోర మా
రణయత్నంబగుటన్ [illegible] చ్ఛన్న బౌద్ధాకృతుల్.

కావునఁ దెంపు సేయుట[illegible] మెఱుఁగుఁడు మాత్ముఁడన్న చోఁ
గేవలుఁడా? సమస్త మెఱిఁగించితి వినా తుది కెక్కఁ జెప్ప నే
నేవిధి వాఁడ నంచుఁ జనియెన్ నృపుఁ డూఁకొనుచున్ విశంకట
వ్యావృత కంధరుండయి చివాలున లేచి చనన్ దనంతటన్.

వేళాఘంటిక మ్రోసెనంచుఁ జను పృథ్వీభర్త నిస్తంద్ర దృ
గ్గోళమ్ముల్ చలవృత్తదీపి[illegible]ల్ బ్రాఁకఁ జే
వ్రేళుల్ ముందల మోపి ద్వారము దెసన్ వీక్షించుచుం బోవు రా
ణ్మౌళిం గంచుకి డాసి పల్కెనట ఘంటానాద వృత్తాంతమున్.

నీవన్నిన ప్రేమికుల సై?
నమ్మ్ను గొప్ప శాంతి ప్రాంగణము నొందబడి కం
బమ్ముల్లిన ప్రేలెడు గుంటా
పల్లవస్త్రీ ప్రాణములతో రొమ్ము చూపనుసురసుచుట.

కడలేని పాపకూపమున దాఁప్రింపచే నే
ఆగళ్లాల్లో లేప్పు ప్రసవాని
పూచిన తింగేట్ పొల్ప్పు కాలుడి మేన
కీపాటు ఘటియిల్లె నేమివిధము?
ఎదురేగ రాదు సౌఖ్యంపు కాంచను
చేసేము నోచెనా! చెలులు కపడదు
తల ప్రాణము ప్రేమిపి నిల్పుకానొస నో చెల్ల
ఘోరంపులాలంగ కొంచేటున్న నేమి?

పసుపు కుంకుమమున్న ఫాలైన ప్రోడున
కేల్చి లాభమేమి? యోమ్మనేమి?
కఠిన దైవనాపనకుఁ గను గ్రుడ్లు జెడగారఁ
జూడలేకపోయె సుదతి సుఖము.

చిన్నికూనలిఁక రింక జీవించి నలువురి
కనులయొందుటఁ దిరుగఁ గలదటమ్మ!
బాధ లెన్నియైన భరియింపఁగల మందు
మగఁడు లేని బ్రదుకు వెగటుగాదె?

అని రాజ్యశ్రీ కిరుగడ
వనితలు గ్రమ్ముకొని యేడ్వవలదోయమ్మా!
జనపతి గలఁ డాయయ్యకు
వినిపింపుము నీదుకోర్కె వితథంబగునే?

ఏకవేణివైతి వేడాదిపాడవున
నీసతీత్వ మమృత నిర్మలంబు
బాధ్యుఁడైన పతికిఁ బాసిన యిల్లాలి
కతని ననుగమింప ననువుపడదె?

రమ్మ పోదము గొంక రాజేమి తేల్చునో
చూచుకొంద మంచు సుదతు లెల్ల
దుఃఖమూర్తి యైన తొయ్యలిఁ గొనివచ్చి
నడవ నునిచి యేడ్వఁ దొడఁగి రపుడె.

ఉర్వీనాథుఁడును జతుర్విధాన్నంబులఁ
దృప్తిమై భుజించి త్రేచి లేచి
స్వర్ణ వర్ణ చంద్ర శాలికాజాల కాం
తికము నందు సేద దేఱుచుండ.

సంబెళ వహించి మౌహూర్తు పీడ్యం బొసంగఁ
పడఁతి యొక్కర్తు వెలితమ్మ పడిగఁ దాల్ప
మసల కించించు కొకతె చామరము వీవ
నన్నుకొను పతి చెవి సోఁకె నార్తరవము.

తోడన లేచి పాపలను దోస్లి బ్రసాదపరిశుద్ధ్యపాత్రమౌ
దోడక నిల్చి చూచు నృపు డీకిఁ గన్గొని చేతులెత్తి య
చ్చేడెలు గొల్లుగాంచు నపుడు చెప్పరి చెప్పుచు నేస్త చుండి రా
గోడెటువంటి దేమి టనుకొందురో ? రాల్గఁ గించి తీఱెడిన్.

తమ మధ్యన్ రాజ్యశ్రీ
సమయోచిత నటన కింత జతపడ సిలుల్
నమలుచు మోముం జెఱఁగిడి
కుములుచుఁ గన్నీరు గ్రుక్కుకొనుచుం బలికెన్.

ఓయి దయామయా ! పలుకనోపుదు నేపరవారి దృష్టిలో
న్యాయమడంగిపోయె నింకఁ జెప్పిన నిపా రిటులైన మాకిఁకన్
సాయము సేయువా రెవరు ? నా [illegible] వారెవ రాప్తులైన వా
పోయిన నేమి ? సుంత దయపుట్ట దదెక్కడి పాపకర్మమో ?

ఏవారి నన్నుఁ జెల్లునె ?
దైవము నను చంటి [illegible]దు ధర్మజ్ఞులు లే
రో విశ్వ మీటువోయెనొ ?
భూవర ! మా యుసురుగొట్టి పోరె ? దురాత్ముల్.

అబము శుభం బెఱుంగ నప్పుడె నది పెండ్లి తదాది నాఁడు నాఁ
డు బికెడు ప్రేమభంగములనూగితి మెందుకుఁ గన్నగుట్టినో !
ప్రబలురు భార్య [illegible] నెపఁ బాపి తెను [illegible] దెట్టూర్చి రీశ్వరా !
అబల ననాథ నార్త నసహాయను సహాయుతే నాదరింపవే !

ప్రాణసమానుఁడైన పతిఁబాసి మతే జగ మేలుదాన నో
మానవనాథ! నా పతిని మాత్రము కంటికిఁ జూపుఁ డంత కీ
ప్రాణము నిల్వకున్న దటులైన భవదిష్టము లేదయేని నా
చే నయినట్టి దాత్మప్రవచించెడిదే జరుగుఁ నిజమ్ముగన్.

ఆఁడుజాతి నుపేక్షించి నంతకాల
మెట్టి దేశము మునుపడ దెసక మెసఁగ
దాఁడు పుట్టువె హేయ మం దనదపాట్లు
కుక్కలై నను బడవండ్రు గొంకరాజ!

ఆర్యపత్నికి సంస్కార మవసరమ్ము
ధర్మ మెడసేయఁదగదు భూధవున కగుట
నెంతకైనను మిమ్ము మెప్పింతు ననుచుఁ
బుడమిఁబడి తాలుగరఁగ వాపోయె నాపె.

ఈ కరణిన్ వచించి పలవించు సతిన్ గని గొంకరాజు చి
త్రాకృతిమాడ్కి నిల్చి పరమాదరమేదురదృష్టిఁ బల్కె నీ
వ్యాకులచిత్త భర్తృవిషయమ్ము విషహ్యముఁగాన నీమె న
త్యాకలఁబెట్ట కార్తిహరమైన ప్రయత్నమొనర్పఁ గోరెదన్.

సాహసంబు స్త్రీకి సద్గుణంబను సూక్తి
వింటి మప్పుడపుడు కంటి మిప్పు
డంతుపట్టనేర వింతుల చెయిదముల్
చుఱుకు గల్గినపుడ చూడవలయు.

న్యాయమున్నది ప్రభువు లున్నారఁటంచు
వగ పుడిపి పంపుఁడని తగువారిఁబంచి
భర్మసోపాన విన్యస్తపాదుఁ డగుచు
నెమ్మదిగ మందిరాభ్యంతరమ్ముఁ జొచ్చె.

అలిగిరాజు

షష్ఠ ఖండము

కోనస్వయము గతి కోట్ల లోనగూడిన వాతని నిక్కం బట్టం బ
గ్గము ... శ్రీపర్వత వనములైన సిరిశైల దవిల్చి రం
దమ్మైన కందమై ప్రమథాపథమంటియుం మూరగవారి నం
దుమ్మడి యేకప్పుగారి సపురొక్క ప్రయోజనముగ్గడించి చెదుర.

శివ సంప్రక్రియలకు నార్య
ప్రవరులు దలపడి కోసి బౌద్ధులు స్థూప
వ ... నాటి మెం ... ంచి
చి ... కు బంధుతె సమాధి చేసి రదేమో ?

బుద్ధరాజాదు లొక్క కొం ... అద్ధములు
సంకేయాళుప్పరై ... మునివి
రిచ్చిహారద్ధమై ... చు నాంచు
కొమ్మనామాత్యుం డొక నికేథమ్మునందు.

ధైర్యసాహసములు వెన్నుదన్ని నిలువ
ఖని ఖనిత్రాది సాధనోత్కరము మెఱయ
పలుఁగి చూచుచు కొన్నె గనూఢి దఱిసి
గునపమునఁ గుక్కించె నాఁగొంటిమిట్ట.

చితచిత లాడెను నోడ లం
దతువులునా నూఁడి గుప్పుమని దుర్గంధం
బతిమాత్రమై కలంచెఁ
గొంతుకుచుఁ బచ్ఛవము నతిపికొని పైకెత్తెన్.

త్రోఁప త్రోఁప యగుచుఁ దోడు పూఁడి దట్టెమ్మె
కాను నీళ్లు వెడలఁ గ్రాఁగుచుండ
నేవ పడక పత్ర మెడలించు తఱి నావు
లింత లెసఁగి కన్ను లింత లయ్యె.

చప్పున సంశయం బొదవి సన్నడి దిక్కయి పంచప్రాణముల్
గుప్పిటఁ బట్టి వ్రేల్గఱచి కొంచెకఁ గాన్యము దప్పివచ్చె నం
చప్పటి కప్పుడే నటనకై హృదయ మ్మొత్తగఁ జేది కన్నులన్
జిప్పిలు బాష్పముల్ దుడిచి చేఁ బ్రగసించి పటుల్ వగర్చుచున్.

నా తండ్రీ! నిన్ని చేను
చేతులతోఁ బెంచి పెద్దఁ జేసితిఁ దుదకీ
రీతిన్ మన్నానరించితి
నేతీరున దుఃఖజలధి నీఁదఁ గలాఁడన్.

కన్నులఁ గన్న మాకె మమకారము తీఱదు తల్లిదండ్రు లిం
కెన్ని విధాలఁ దూలి తపియింతురొ ? నీదెస కూర్మి పెంపునన్
అన్నము నీళ్లు రోసితి మహైన శరీరము వాసి పోవలే
కున్నది ప్రాణ మే బ్రటికియున్ మఱికెవ్వరి నుద్ధరించెదన్ .

పొల్ల యొడలి కూరక దుగ
పిల్లం దగ దంష్ట్రు ముంపు వెనుకలు లేకి
ట్లల్లాడించెను దైవము
చల్లఁగ వర్థిల్లు నాత్మ్యజన పూజితమై.

త్యాగధనాగ్రణి యెమ్మల
ప్రోఁగున కొప్పకప్రుషు వీగపూజలు జరుగన్
వేగకముస్న మతాంతరు
లాఁగకమునె కొలిచి పోదునని వినతుండై .

పసిఁడి జన్నిదముతోఁ బచ్చలహారమ్ము
నెఱైమ్ముగా మెడఁ జుట్టినాఁడు
రవల యుంగరముతో రత్నకంకణము తోం
దొరపాటుగాఁ గేలఁదొడిఁగినాఁడు

కట్టు దువ్వలువతోఁ బట్టుదుప్పట మెల్ల
కడ లొత్తుగా మేనఁ గప్పినాఁడు
పునుఁగు జవ్వాదితో సనుప గందమ్ము కో
కొల్లగా నిలువెల్లఁ జల్లినాఁడు

నిబ్బరము దోఁపఁగఁ బ్రదక్షిణించినాఁడు
సరగ దట్టెమ్ము నటఁ బొందుపఱిచినాఁడు
మెలఁకువగఁ బాత్ర మంకించి బ్రమిఁగినాఁడు
ధీరధీరమ్ముగా బయల్దేరినాఁడు.

తన కడగంటి చూపునఁ బ్రేలు గరువమ్ము
చిలిపి చీఁకటి తాలలోలుచు నేమొ!
తన వేఁడి నిట్టూరుపునఁ గ్రాఁగు సుమ్మెర
కొఱవిగాడుపు గొంతు గొఱుకునేమొ!
తన కరుణారసమ్మునఁ బొంగు దైన్యమ్ము
పెనుబయళ్ళను నేడిపించునేమొ?
తన భావనోద్రేకమున రేఁగు క్రోధమ్ము
మలిగిన సొద రగుల్కొలుపునేమొ?

ప్రబల చండీశ తాండవోపద్రవంబు
మాని నీరవమైన శ్మశానలక్ష్మి
ప్రతిపదమ్మునఁ గొమ్మన్న భావవీధి
బీతుగొల్పక దాఁగుదు మూఁతలాడె.

బుద్ధరా జనుమానమునఁ బోవునేగాని
పరమ విస్రంభైక పాత్రుఁ డితఁడు
కృపణుఁడై నను గొంకనృపుఁ డింత దెలియక
పెద్దకాలమ్ము గొల్పించుకొనునె?

దొరలపెఁ గొ[illegible]నా క[illegible] చే పనికి రేయి
సపిత్ర ప్ర[illegible]డుఁ బెంపఁ గలిగి వారె?
మతకక్షులెల్లు దుర్వృత్తులు పాలకులైనఁ
బాలిత ప్రజల కాపదలు పొదలు

పోని జేని యుష్ప ఫ్రులును దిన్నందుల
కతని తోడి లోక మంత మనుచు
గూఢ చారు లెల్లఁ గొమ్మన్న వెనువెంట
నంటి నడచి రతని యింటి దనుక.

పిమ్మటన్ బుద్ధరాజు గృ[illegible] దటిసి
అంచలంచల వార్త[illegible] చినార
లంత విని యాగ్రహ[illegible]గ్రై య[illegible]ంగు
నేరుగాఁ జని పతికెన్నొ సూ[illegible]సె.

కొమ్మన్న రాక కని గృ
హమ్మున శివతాలి ప్రభృతు లత్యాసక్తిన్
గుమ్మము దెసఁ దిలకి చూచుచుఁ
గొమ్మన్నన్ జూచి యెదురుకొని రని రార్యా;

కాయా పండా మతిసీ
పోయినపని రాచవారి పోకడ తెలుఁగన్
మా యబ్బుతరమ ! మాయకు
మాయం గల్పింపఁ దగుసమాత్యులు దక్కన్.

ఆమందహాసలవ మే
దో మర్మ మ్ముగ్గడింప నున్నది రాజ్య
శ్రీమూలె మరచినారా;
స్వామిద్రోహ మ్మెన్నెనర్ప సాగిన దన్నన్ .

ఏ మే మను సచివున కా
స్వాములు కేల్మోడ్చి చెప్పసాగిరి వేళ్యల్
సామేను గోసి యిచ్చిన
బై మెఱుఁగుల కాని మేలుపడ రక్కటనన్ .

బుద్ధరాజు గొంక భూపాలు నొప్పించి
దీని గుట్టుమట్టు "సేన" దెలిసి
రేకమోపనీక రేచర్ల పేర్మిని
మూలమున సమస్తమును వెలార్చె.

అతని వలపు గత్తె యగుచె పాపసానిని
రచ్చ కీడ్చి యొడలు గ్రచ్చినంత
పుణ్యారాలు తోడఁబుట్టు వృత్తాంతమ్మె
తప్పఁ గ్రుంక వెఱచి చెప్పె నొకట .

అప్పు డప్పుడ పిల్వనంపి రాజ్యశ్రీని
క్రొవ్విదంబులను వాక్రువ్వ మనిరి
ఆమె "ససేమిరా" యన నుల్లకట్టు వా
క్యము లాడిరంతఁబో కాన వెట్టె

రార దండలు వ్రేతు మని రాగ్రహించిరి
చెఱగొందు మనిరి హింసింతు మనిరి
అయినఁ గానిం డని యాకె పిర్వీఁకు సే
యఁగఁ దొండపుం ద్రాట నడిచి తేళ్ల
గిల్లి పొడిపించి రూసర వెల్లి విడిచి
తొడలు పిడిచి రిఁకెన్నని నుడువఁగలము
బాధపడఁజాల కా బిడ పడితిఁ జెడితి
నని వచించిన దస్మదీయప్రవృత్తి.

కావున మిమ్ము బందెగొనఁగాఁ బ్రయతింతురు మీర లైనచోఁ
దేవుఁడెఱుంగు మాగతులుతిన్నఁగనూళ్లలుగానియూళ్లకుఁ
బోవలె బిచ్చమెత్తుగొనఁ బోయిన ధూర్తులుపుట్టనిత్తురా!
కావరుఁ డేలురాజ్యమున గౌరవభాజను లుండ నేర్తురే!

అని తంద్రాళువులై కను
కని నిల్చిన మంత్రి ముఖవికాసమ్మునదై
మునివంట గోరు గఱచుచుఁ
గనులింతై నుడివె నిర్వికారనిరూఢిన్.

ఆపె కతన మనకు నగడు ఘటిల్లెన
దింక నిట్టి గొడవ లెత్తఁ జనదు
చిత్తశుద్ధిలేని స్త్రీ లెందుఁ గొఱగారు
తనకనైన యెడరు మనకుఁగాదె.

ఇద్ధమతుల్ మ తేమి వచియింతురో ? ప్రాణముధారవోయసం
సిద్ధుఁడనై తి బ్రాహ్మణ విశిష్టత కోర్వక కత్తిదూయు దు
ర్బుద్ధుల దోర్చ్ఛ దర్ బరమపూజ్యుఁడు శ్రీపృథుశర్మ గా కేవం
డిద్ధర నిట్టి త్యాగ మొనరించెను ? తత్కృతి కంజలించెదన్.

శివతాతీ ! మన మీ భూ
భువనమ్ముల నేలఁగలమె ? పురుషార్థము లం
దేవఁడు కృతార్థతముండో
చివరకు నిహపరము లతని చేతివ సుమ్మీ ?

మీ రాదమఱచి మెలఁగకుఁ
డేరో జెట్టిదొ ? నమస్త మెఱుఁగుదు రై నన్
గ్రూరాత్ముల చే పడక ప్ర
చారము సాగింపుఁ డంధ్ర జనపదములలో.

శివతాతి
శ్రీవారు చిచ్చఱుకుఁ డనఁ
గావలెనే కాని యంతకన్నన్ గలదా ?
దేవా ! యార్యమతస్థిర
సేవాతత్పరుల కెంత చేసినఁ జెడునే ?

అడుగ మఱచితి దుష్టమైన లేదె
త్రోవ నడిచిరె ? మా కేమి తోఁపకున్న
దన్ననగి కొమ్మనామాత్యుఁ డున్న విషయ
మింత వివ రగ్గడించె జనాంతికమ్ముగ.

శాఁగలసాధ్యము లే విషయకల్పనముల్ విపదర్థనాశనో
ద్యోగము స్వార్థసంగ్రహము ద్వేషము మాత్మవిచార పూర్వక
త్యాగ ముపాంశుపర్తనము తప్పుపతాశికెఁ జెల్లి మీరు వే
నేగఁ బురంబు వీడఁ గటువిశ్వమె సర్వము చక్కఁబెట్టెదన్.

అని వారిన్ దగుఁరీతి వీడ్కొలిపి యాత్మ్యాగారముజ్ జేరె నే
మని వర్ణింతుము తన్మనస్థితి మనోవ్యాపార మట్లుంచుఁ డా
తని ప్రాఁగన్నుల ముందనాథ జనరక్తస్నానముం జేసిని
ల్చిన దండ్రావని జేపు తన్నుఁ జరితశ్రీ చీల్చి చెండాడదా?

ఆనీచుండిది లెస్స సేయక మతవ్యామోహ మెచ్చెచ్చు నిజ
ప్రాణమ్ముల్ బలివెట్టి బౌద్ధుల రహస్యమ్ముల్లఁ బట్టించె న
ద్దానిం దానుగ్రహింప నీక్రియఁ గుతంత్రా లెన్ని యో పన్నె నే
మైన న్నేఁటికి నొడ్డువట్టె భవితవ్యమ్మెట్లు సాధించునో?

ఎవఁడైనన్ భువి నుట్టిగట్టుకొని నూరేగండు రారాజులై
భువనమ్ముల్ తలక్రిందొనర్చిరఁట యా? బొక్కెండు కూడింత గు
డ్డవినాడక్కన దేమిటందు మతస్రష్టల్ వోయినన్ వారి ధ
ర్మవిశేషమ్ములు మాఱుచున్న నరులీమర్మమ్ము గుర్తింపరే?

ఏవో స్వార్థపరుల్ వచింతురది పోనీ దేవతాసృష్టముల్
మీవారన్నటు మాఱనేరవు నరుల్ సృష్టించుకొన్నట్టి విం
దే వేళన్ బడి మాఱకుండవటు కాదే నిన్ని వ్యత్యాసముల్
ఢావిలుండ దిటుల్ వచించు కృతి నార్యావర్త మెగ్గాడదే!

తనకుంగూలుచుఁ దోఁకగొంక స్వప్రుఁడై దైత్యమ్ము చూపందు ర
మ్మనుచుం బొమ్మనుచుం యథావిధిఁ దను త్యాదమ్ముగాఁ బిల్చి ని
చ్చనుసర్థాపన మూత్రఁ బంధుప్రియుఁ ప్రేల్చున్ జన్నిట్టుల్ చూచుభూ
పునకాఁయియా పెనుసేఁత సొమ్ము నెనిటో ఎవ్వరిట్టి సిద్ధువారుండరే?

తన ధర్మమ్మున కడ్డువచ్చు నెడ నిః క్షత్రమ్ము ముంగాలఁ ద
న్నినఁగాదందురె? వానిసొమ్ము దినుచున్ వేలార్చు యత్నంబు హీ
నునకై నన్ గొఱగాదమాత్యుఁడయియుందున్ రాజ్యచక్రమ్ముగై
కొనినట్టేటను బుట్టిముంపఁ దలఁచెన్ గొమ్మన్న సామాన్యుఁడే?

పొడికన్నుల్ వడి నిద్ర గూరఁ దనయంబున్ గొట్టు మిట్టాడులో
నుడుకుల్ బట్టెల కొత్తగిల్లుఁ బలువహారూహించు నుష్ణోగ్రతల్
మిడుకుల్ తెప్పలనప్పళించుఁ బలుకుమ్మెల్ పోవఁగా నూలు న
ప్పుడ వీతేరఁ దోఁడంగె మందపవనంబుల్ గంధవాహంబులై.

పలుచని మేనిపై నొలసి బాలసమీరము హాయిగొల్పఁగా
నలసటదీఱి కన్నులెఱుపై యొఱపెక్కిన మోముమీఁది దు
వ్వలువఁ దెమల్చి లేచి నిడువాలు బొమల్ సవరించి మీసముల్
మెలుచుచు వచ్చి గుమ్మము సమీపమునన్ నిలిచెన్నిరీహుఁడై.

తలుపుం దట్టిన సవ్వడిన్ విని సముత్సాహంబు రెట్టింప తె
క్కల నట్టిట్టని దార హస్తగత లేఖం గాంచి విభ్రాంతుఁడై
వలకేలం గొని నిల్వుగాళులన తత్ప్రాంతరార్థంబు క
న్నులనల్లల్లఁ బఠించె నుత్ హృదయతంత్రుల్ సాగి మ్రోఁగఁగన్

మరుమాటన్నది లేదు పిన్ననగ వున్మాకమ్ము సూచించె న
బ్బురముఁ గాగొల్పె ముఖద్యుతుల్ పలురకంబుల్ భావనోద్రేకముల్
చుఱుకుం జూపులఁ దొంగిచూచినవి యచ్చోనిల్చివీక్షించు న
య్యారవిందేక్షణ మానసాంబుజము నీరైపోయె నొక్కుమ్మడిన్.

రాజైనమాత్ర ధర్మగ్లాని సైతుమా ?
ఉద్వర్తనుల నెంత కోర్వరంట
లోఁబడి "ముష్టి" నీళులఁ ద్రావుచుంటిమా ?
సాధింతురఁటె యెంత సాహసోక్తి
తమ యాజ్ఞమీఱి పురము వీడరాడఁటే
ఏమూ మహారాజు దీమసమ్ము
పట్టి యీవలెనఁటే బౌద్ధవిద్వేషులఁ
బడియుండ్రి గాఁబోలు బానిసీంద్రు

పిలుపు తగిలిన తోడనే నిలువుగాళ్ళఁ
గొలువఁ బోవలెనఁటె యెంత గొప్పతనము
నోరలుగా ? వారిఁ గొలువక జరుగ దింకఁ
గొట్టికొమ్మన వేయఁడా గొంకరాజు.

చోళుల కాంధ్రులు జోబిళ్ళుపచరింపఁ
దన ప్రభుశక్తి కారణముగాదు
చాళుక్య మన్మథాశ్రయ లబ్ధికీశ్వర
సాక్షిగాఁ దన మంత్రశక్తిగాదు

వివిధసప్తాంగ ప్రవృద్ధికి తన సము
త్సాహశక్తి ప్రదర్శనముగాదు
గుండెపైఁ జేయి వోపికొని నిద్రగూరఁగా
దన బంధుబల విజృంభణముగాదు

గర్వితారాతి దుర్భరోగ్ర ప్రతాప
దీపనిర్వాపణోపాయ దీపితమ్మ
మాత్య మహిమానుభావ మన్మాటమఱచె
శుద్ధ బుద్ధావతారుఁడై చోళరాజు.

త్వరపడి పంచినాఁడ శివతాతి పరాకున బౌద్ధవేషముల్
మఱవఁడుగా? దురాత్ము లిదిమాత్రమువాసనపట్టకుందురా?
వెరవుగలట్టి వేగరుల విశ్వసనీయుల నంపు మింతకే
పుర మెడఁబాసి యుండరని పుచ్ఛఁ దదంగన నాత్రమేర్పడన్.

పంచెనేగాని యప్పాఱువాఁ డమరావ
తీచైత్యమర్మముల్ తెలియఁగలఁడె
తెలిసి తాఁజెప్పిన పలుకు ప్రకారమ్ము
బౌద్ధవాటిక దగ్ధపఱుపగలఁడె
పఱిచి నిర్భీతుఁడై బ్రాహ్మ్యధర్మంబందు
నలవోకగా నెలకొలుపగలఁడె
కొలిపి తానిచటి కిమ్ములవచ్చి తమతమ
కున్ నిండుమోదమ్ము గూర్పఁగలఁడె

ఐన మాబాపనులు నమ్మరాని స్వామి
లంధ్రదేశమునన్ బౌద్ధులైన దెవ్వ
రనుకొనుచుఁ గొమ్మనామాత్యుఁ డచటువాసెఁ
గార్యపర్యాకులత్వమ్ము గడలుకొనఁగ.

కొమ్మనపత్ని రోజు చిదిగో మరలుం డల బుద్ధరాజు తం
త్రమ్ము లెఱుంగ శక్యమగునా శివతాతి రహస్యమార్గమ
ధ్యమ్మునయందుఁ బట్టువడె నంట తదర్థ మనన్యసాధ్యయ
త్నమ్మొనరించి వచ్చితి సుధన్వుని బంపుఁడెఱింగి వచ్చెదన్

అనినన్ గొమ్మన కచ్చెరు
వనుమాన మనూన మాగ్రహము వొడమిన ము
ఖ్యాన వ్రేలఖ్యానఁ గే లిడి
వనిత కనున్ దీన దూనవదనుం డగుచున్.

చిక్కెట? చిక్కెనేని తనశిష్యులతోడ నవెట్టిబావఁడా
దిక్కన కేగరాదని పదింబదిగాఁ జెవిగొట్టి చెప్పితిన్
మొక్కలు లేమిసేయ రిఁక మూడిన దెల్లర కైననేమి? నా
ముక్కున నావిగల్గిన సమూలముగా నశియింత్రు శాత్రవుల్

ఏమే యొనరించితివో
మోమోడక తెల్పుమింద మూలమ్మున మ
త్కామిత సిద్ధి ఘటిల్లునొ?
భూములు గీములను విడిచి పోవఁగ వలెనో?

మిన్నుకే సేతువు చేసిన
వెన్నెలపు నైశ్శబ్ద్యనీలపు రింటోలు ప్రత్యూ
త్పన్నసుతుందు మపుప్పై
మిన్నగనే ఛాకంబు చేసి మెప్పింప టేటి ?

కోష్ణుసపత్ని

మీ గింత దూర మొందుల
కారోపించెదరు విందు రదిలయుక్ మీమో
మూపుప్పుఁ గాఁకల కగ్గం
బై రహించెడిఁ బ్రొద్దుపొడిచిన జెఱుంగరోకో !

రా రండని నాథుని చెవిఁ
జేరి సమస్తమ్ము తెలియఁ జెప్పిన దుదయు
శ్రీరమ్యములై తన్ముఖ
నీరజములు మందహాస విభృతములయ్యెన్.

ప్రారంభ భానుమండల
మారూఢప్రాగ్దిశాచ లాగ్రతటంబై
నీ రెండగాసి బంధూ
కారుణ ధారణికిఁ జెలువ మాపాదించెన్.

అలుగురాజు

సప్తమఖండము

చందవోలున కెడదవ్వునందుఁ బట్టు
వడిన శివతాతి ప్రభృతుల భటకదంబ
మార్య మర్యాద వాటింప కడఁచి తెచ్చు
చున్న మొఱవెట్టి రిట్టు లయ్యుర్వి సురులు.

ఓరన్న ! యూరూర నుంఛవృత్తిఁ జరించు
నిఱుపేదలం బట్టు పఱుపఁ జన్నె ?
నిన్న మొన్నటి నుండి నిట్రుపాసంబుంటి
మాఁకటి మొగము లింతరయ రాదె ?
మా తెల్వి కాక రాచమంతనాలా ? యథా
ర్థ బంటి మీ జన్నిదములతోడు
వినరేల ? మీ కడుపునఁ బుట్టువారము
పుణ్యా ముండును పీడ్చి పుచ్చుఁ డివ్వి

హస్తములు గావు కాళ్లందు మయ్యలార !
తెలియరో " బ్రాహ్మణో మమ దేవతా " యఁ
టన్న సూక్తి కలిప్రతాపాతిశయము
కతన మాబోంట్ల కిట్టి దుర్గతి ఘటిల్లె.

అల వింధ్యగర్వ మదాపహారి చరిత్ర
మణుమాత్ర విన్నమా కలుగఁ డెనఁడు
నిక్షత్త్రి మొనరించెనే జగమ్మబ్బలు
వాఁడిమి కోడ కెవ్వాఁడు బ్రదికె
అఱకాలి కంటివాఁ డలుగఁ డల్గిననాఁడె
పోలు పేద కుండునే భూతధాత్రి
తన పేరఁ బృథ్వి వొల్చినఁ బొంగని ఘనుండు
తెకతేర విడువక దిక్కు గలదె ?

వంశమర్యాద లెఱుఁగని వారి బ్రోలఁ
దడవ నేటికి మా పూర్వ దర్ప మనుచు
నుద్ధతులు కొంద ఱాడిన నొడిసి పొడిచి
రోజ చెడ బిట్టు కెరలించి రాజభటులు.

కుమ్ము సద్దు లాడుకొను చిరువాఁగులు
రాజధాని ప్రాంతరమ్ముం చేరి
మార్గమధ్యఁ బొదలు మాకందవనిలోని
జనుల కలకలమ్ము వినిరి చనిరి.

విని నదొక్కటి ప్రజ సెప్పు కొనిన దొకటి
సరిగ విననీరు ముందుకు సాగనీయ
రంతలో నలబల మెక్కుడై కలంగు
నీటి గుంపున కుబలాట మేమి చెప్ప!

తలఁదూర్చఁజూతు రదల్చువారి నెవుస్త
రలవి దప్పిన వెనుకంజ వేయు
కొండొరు మెడలపై కుంకి వీక్షింతురు
గుదికాళ్ల నటునిటు క్రుమ్మివిడుతు
రోపికలేని వా రొదిగి రొయ్యొయ్య చూ
పందినవారు పుణ్యాత్ము లౌలు
తెలవాఁ చ్చుకొనె నని కలుఁపాఁ [illegible] వా
రే చయ్యు ప్రాణాల కెసుగుపెట్టి
చెడి. యురిపాలఁ బడినవో చెప్పలేము
పాప మనరాదు పొందని పలికె రెపుసు
నోటి కొకమాట ? పాప మూఁ బోటిఁగూర్చి
జిహ్వాకసరూడ నెన్నెన్నొ చెప్పికొనిరి.

భటు లుబలాటమెక్కుడయి బ్రాహ్మణహస్తములూఁదిపట్టిమో
మటునిటు ద్రిప్పకొక్క మొగి. నారయుచుండ్రి తదేకచిత్తు లే
దెటు ఘటియిల్లెనో ? తెలియ దింతటిలోన జనప్రవాహము
త్కటమయినల్లఁద్రొక్కుకొనఁగాఁ బిరువీఁకులుసంఘటిల్లినన్.

తెలిపికొఁ జని రక్షకభటు
లరసిరో ? లేదో ? తదీయ హస్తగతులు గా
కరములు వట్టెదరేలా
సరిసరి ? యేనాఁటి మిత్రసత్త్వములయ్యా !

విడువుఁడు కోడిగములకున్
బడఁతులు లభియింపలేదె ? పాపపుసొమ్ముల్
పొడిచెడిది గాక పనివడి
చెడుచేఁతల నొడికట్లు సేసిననగరే ?

అన విభ్రాంతమనస్కులై భటులమేయ క్రోధ విస్ఫూర్జితా
ననదృక్కుల్ పరిగించి రుద్యత ముఖ భ్రూభంగ రేఖా విజృం
భణముల్ చూపిరి మాటిమాటికి నధఃస్పందమ్ము గావించి రు
స్సని నిట్టూర్చిరి పండ్లుగీఁటిరి దురర్ఘాలాపముల్ పల్కుచున్.

అవలన్ దక్కువదిన్న వారెవరు? బాహాబాహిఁ బోరాడఁగాఁ
లవమైనన్ వెనుకంజ వేయరు జనుల్ తద్విప్రలాపార్భటీ
వివరమ్ముల్ విని నాసికాగ్రములపై వ్రేల్మోపి కొంచుండిరిం
తవకాశమ్ము లభింపనేమి? భటు లుద్దాడింప రం దొక్కనిన్.

ఆపై నించుక కాళ్ళబేరమయి నెయ్యంబార నో యయ్యలా
రా! పాపాత్ములు మోసపుచ్చిరిఁకమా ప్రాణమ్ములున్ దక్కవే
దో పట్టింపున కంటి మాలిగొనరార్యుల్ రాజవిద్రోహులన్
సైపంబో రెడసేయ కిందలి రహస్యమ్మింత వాక్రువ్వరే ?

కడుపుం గక్కుఁ ద్రోతిఁ దపింతుము నమస్కారమ్ముఁ గావింతుమా
చెడుగుల్ వోయిన జాతులన్నిడువరే జీవమ్ములన్నిల్పరే?
పిడివాదమ్ము లొనర్పకుండని భటుల్ వేర్వేరఁ బ్రార్థించినన్
దుడుకుల్ తుందుడుకుల్ వచింతురు హసింతుర్ తంత్రవిక్రాంతులై.

ఈ వాగ్వాదము లేలా?
భూవరుఁడే తేల్చఁగలఁడు వాదమని భటులు
చ్చావచ వచనంబుల వా
రేవెసఁ బెనఁగినను విడువ కేగిరి పురికిన్.

బంధితులేగు త్రొవ్వట్టున మూఁగురు
కంచె కొక్కరుగఁ దప్పించుకొనిరి
ఘటకుఁడు శివతాతి కన్మొఱంగి యమాత్యు
నర్థాంగి పఁపిన యంబరాదు
లనుదాల్చి పొంచుకట్టున కొప్పిదముఁ గూర్చ
నతఁడోకఁ గన్నులు జిడిగొనంగ
ముడివీడ పైఁటవీస్వడ మిట్టపొమ్మను
ముంజేత నూరక మోఁదుకొనుచు
గుంపుఁ జొఱఁబాఱి యక్కలా? గొంకరాజు
నేలుబడి నింతపడితి వేమే యనాథ
లిలు బనులు జేయుచే పాప మీలువుడిపి
చక్కఁజేచు చుందు రింత కీశ్వరుఁడుగలఁడె?

అని దుఃఖాబ్ధి నిమగ్నుయైనటుల హాహాకార దీనాననం
బున వచ్చోటికి నేగి చూపఱు సముత్సుకతాద్భుతశ్రీకమై
కనుచుండ న్నయనాంచలంబులఁ బటాగ్రంబొత్తి యెల్గెత్తి బో
రున నేడ్చెన్ మగబింకముట్టిపడు నూత్నాంగాద్పులుడ్డాడఁగన్.

ఈ శోక దేవత యెవరయా పాపము
కడు దీనముగ బాలు గరఁగ నేడ్చు
పోలఁతు లిర్వురు నక్క సెలియండ్రు గావలెఁ
గాక తక్కిన నిట్టి శోక మున్నె?
త్రాణ చెడ్డది గాని ప్రాణభయమ్ము లే
దింత కాపె యదృష్టవంతురాలు
ఏమట్టు? యొంటి నెం జేసుచుంటిరి దొంగ
తోఁడు బోతను బుద్ధి దోఁపలేదె?
దగర లైన నేమి? మగతోడునం బోరె
కట్టలేక చన్న గొట్ట గఱచు
నెంత పితపకాల మిన్నాళ్లవలెఁ గాదు
ప్రజకుఁ గంటి పిచ్చ బలిసిపోయె.

మొగము జేప టగ్గి తగిల ముచ్చుముడింగెఁ
జెట్టు నీడకేనిఁ జేర్పరమ్మ!
పిడచగట్టె నోరు తడిగుడ్డ పిడుచుఁడు
తెలివిసేరు ననుచుఁ బలువు రసుడు.

నాన్న

నలుపురు పట్టుపట్టుఁడని నారటు పట్టిరి చెట్టునీడ కే
ప్పాలఁతుక తేఱుచుఁ బులుపు పుల్కుసఁగన్గొని కంటివెంట నీ
రొలికిన దామెపైన పడి యుష్మలికించెడు వ్యక్తి షఃమ్ము ని
ప్పాల మెడఁబాపి పుణ్యాషునఁబొందని దీనతదోఁప బల్కినన్

పెక్కురు జాలిగూరి తదభీష్టముచొప్పున ముందలూరి కా
దిక్కునడించిపోయిరిఁకఁ దేఱుటో? పాఱుటో? దేవుఁడన్న వాఁ
డొక్కఁడెఱుంగు మా కవితకున్న బలంబుపయోగ పెట్టినన్
దెక్కలికాంద్ర పన్నుగడ తేలునె? యూహకుమించెవంచనల్.

పకపకనవ్వు కొం చొకరిపై నొక రూరక నొడ్డగిల్లు చీ
మొకములఁట య్యోబాపనుల మోసములన్ గమనించువారఁటం
చెకసెకమాడుకొంచుఁ దమకించుచు వేసములిట్టిమార్చుకొం
చొకరొకరెచ్చరించుకొను చూడనిఁబాడి రుదీచి దిక్కుగన్.

ఈ విషయమ్ము పొక్కిన య దిబ్బడిముబ్బడిగాఁ బురమ్ములో
భూవరుఁ డంతు తేల్చుఁడనిపుచ్చె భటాగ్రణులన్ క్షణమ్ములో
ద్రోవకు మూపు రేసి వలఁతుల్ భటులేగిరి మూల మూలలన్
దేవిరి పాంథలోకము న దేపని గోఁజిరి దిట్టు లుండఁగన్.

శివతాతి ముందునడచుచు
నవునోయి! సుధన్వ! వింటి మది గోడలకున్
జెవులుండు నంద్రు మెల్లఁగ
వివరింపుము జరిగినట్టి విధమెట్టిదియో?

సుధన్వుఁడు

ఆనడికి రేయి మంత్రి శర్మ
శాన ప్రదేశమున కొంటిఁజనఁగా రాజ్య
శ్రీని విడిపించు తలఁపున
నేనున్ దత్సతియు నింత నెఱపితి మన్నా!

శివతాతి

బంధించిన దెఱుఁగను బరి
పంథులు మన గుట్టు దెలియ బాధించినటుల్
బంధులె నేరుగ ధనలో
భాంథతఁ దనుఁబట్టి యిచ్చినట్టుల విందున్.

సుధన్వుఁడు

అవు నవు నింత వట్టయిన దానల సర్వమెఱుంగఁగోరి భూ
ధవుఁడును,బుద్ధరాజు బహుధాపొరిపుచ్చియు భాగ్యహమ్మునం
దెవరి కెఱుఁగ నీకునిచి రెల్లి యథార్థము దేల్చి కొఱ్ఱునన్
దవులుతు రన్న వార్త విని తల్లడ మందితి మా నిశీథినిన్.

వెలలితి నేలమాళిగ వివిక్త ప్రదేశములందుఁ బొంచితిన్
వలువు నెఱింగితిన్ భటుల వర్తనముల్ గమనించితిన్ బ్రసు
ప్తులపయి మచ్చుఁ జల్లితిఁబ్రబుద్ధుఁడువృద్ధుఁడొకండెదిర్చినన్
మొల పిడిబాఁకునన్ బొడిచి మొత్తితి నెత్తళివట్టి దాఁటితిన్.

ఆయెడ గబ్బిగీమగు బుయారమునం దొకమాఱుమూలఁ బ
ద్మాయతపత్రనేత్ర హృదయవ్యథతో భవితవ్యగాథతో
మాయదుకన్నుత్రిప్పదిటుమోమింక నెంతని మొత్తుకొందువా
తాయనసంస్థితుండనయి తద్గతవృత్తము లుగ్గడించితిన్.

చివర కేదో సరిదాఁకిన
నెవరది యని జాలిగదుర నేడ్చిన దువిదా!
పొవిలెద వెందుల కన నుడి
కవిలిక గుర్తించి జాలకము డగ్గఱినన్.

జరిగినది జరుగనున్నది
వివరించితిఁ దత్క్షణంబ వెలలు నుపాయం
బవసర మంటిని నుభయుల
కెవరికి వైదొలఁగు వివర మేర్పడకున్నన్.

ఊహాదక్కి కప్పు నూటాడఁ బొడిచితి
బీటవాఱి యింత పెణకవిఱుగ
సందుఁ జొచ్చి మఱొక శ్వభ్రమార్గమ్మునఁ
జేఁదుకొంటి నామెఁ జెఱఁగువట్టి.

బైటఁబడితి ముపరి భాగాయుధాగార
గర్భగోళ మొందు గడుపవలయు
ముప్పుదెలిసి వేషములు మార్చుకొని లోన
సణగి రద్ది చేయ సాగినాము.

ఆయుధాగార పాలకుఁ డలఁతఁగూరి
కసరి మూషికబుద్ధి ప్రాఁగన్ను వెట్టెఁ
గాని యలజడికతనఁ జీకాకువొడమి
అమ్ముబలె వచ్చి తక్కవాటమ్ము దెఱచె.

అసిపిల్లా!యనివృద్ధుఁడుఱ బెనఁగినట్లాయమ్మయుఱ నేనయో
వసిదానఱ దలిదండ్రు లర్థమునకై ప్రాల్మాలి యిస్నీచుతో
మసలఱబంపిరి ప్రెుక్కుదైవమును నోమం జుట్టముల్లేని నా
రసికత్వమ్మున కాససేయఁగల జారస్వామి లింకుందురా ?

నన్ను బోనివారు చిన్ని కూఁతులులేరె!
ఆఁడుతోడు లేదె? యాలు లేదె?
వీడు పొమ్మఁటన్నఁ గాడు రమ్మనుచుండె
సిగ్గు సెరము లేదె! జీవితముకు.

"అసె"చాలింపు మెుయారిభామవని రాజ్యశ్రీ ననుంబట్టి యొ
క్కసిఁ బైకుంకిన భీతచిత్తబలె నయ్యో కావవేయంచు గు
ట్టసియాడఱ దనకాళ్లుపట్టితి నగారాధ్యత్కుఁ డస్మన్మనో
వ్యసనమ్ముఱ గని తన్నుఁ బూరుషునిగాభావించిసక్రోధుఁడై.

ఏరా వీరబలా! పరాంగనలతో నిట్లొంటిఁ గ్రీడించు వ్యా
పార మ్మెన్నఁడు నేర్చుకొంటివివి జరాభారమ్ము పైకొన్న దీ
కారాగారము గాచుచుంటి వదియుంగా కిల్లునిల్లాలు పే
రూరుంగల్గిన వాఁడవీక్రియకు నుద్యోగింతువా! ధూర్తుఁడా!

రారమ్మని మెడఁబట్టి బ
జారునకుం గొంటి నన్నుఁ జననీక ముఖ
ద్వారము బంధించి వెసం
జేరి పదింబదిగ వలపు చిలుకం బలుకన్.

ఎవ్వరు లేరని వగచితి
వివ్వోడఁగొట దొరకె నీకు నితనికి నేఁతో
దవ్వగదె? పలుకు విన్నన్
నవ్వరె? సరిదాఁకెఁగాని నా యెదురెదురన్.

మాటవరుస కందు మనసింత గలిసిన
క్రొత్త సేయ వెన్ని కోర్కెలున్నఁ
బాలఁతి తూఁగి రాదు పురుషుండు మునుపడ
వలయుఁగాని చేయి గలుపు వేళ.

వలపుగంధ మెపుడు వాసింపవలెఁగాని
ధనమదెల్ల శాశ్వతమ్ముగాదు
పరువ మొలుకువాని పచ్చికాటూలని
చిట్టకములఁ దృప్తి చెందవలయు.

ఒంటిగానఁ గొంచె ముత్సాహ పడుచుంటి
నీకుమాత్ర మెంతో కాఁక లేదె?
అన్యు లింతసైప రాముత్తెమంత మా
టూడిపడిన దనుక నోర్చుకొందు.

చల్లగాలి కలరి జాబిల్లి వెన్నెల
కల్లసిల్లి తలఁపు లుప్పతిల్లెఁ
దేటిచూచు కొలఁదిఁ దీఁజని తలఁపులు
పొలసి నరములన్ని సలుపు పుట్టె.

అని మెల్ల మెల్ల డాయం
జనుదెంచి రసాతిరేక సంజనిత కళా
వినిహత విషయాంతరుఁడై
చనుమొనల స్పృశింపఁ గేలు సారించునెడన్.

ఎక్కడలేని కోప ముదయించిన దేమనుకొన్న నేమగున్
బక్కునఁ గాక తాను కటిబంధ నివేశిత శాతఖడ్గుఁడై
వెక్కసపాటు దక్కి యటు వెట్టితి మోహపుఁ దుగ్రకోపనుం
డెక్కతమో సహించె మరుఁ డేచిన నీశ్వరుఁడున్న దక్కఁడా?

తా నపుడు పడ్డ విరహవేదనల వెల్లి
నన్నుఁ బట్టిచిన వాకకొన్ని విన్నయెడల
నవ్వుటే గాదు పలుచోట్లఁ ద్రవ్వెదనుచుఁ
దప్పఁ గ్రుంకు నెడన్ శివతాతి నగుచు.

ఆ బిడకు వృద్ధవేష మెట్లలవరించి
తీవు సరె? యన్న నీ తెల్వి యిట్టి దగునె
మొదట నాచేతఁ గెడసిన ముదుకఁ డింత
కయ్యోనని యొయ్యన సుధన్వుఁ డపహసించె.

ఆ పయి నేమి ఘటిల్లెనో ?
దాఁపకు మన నతని కను సుధన్యుఁ డసాధ్యుం
డా పలుగాకి మనోజ
వ్యాపారాసక్తి నిట్టు లను వినతుండై .

చూతువుగా తేపు శుద్ధాంత మట్లు నీ
యెడ లెల్ల బంగార మొప్పఁగొనవె !
విందువుగా వీడు వీడెల్ల రేపాడి
కొలిచి మెప్పించెదు పలుకుబడులు
పొందెదుగా పూటపూటకు నొకవింత
పొలుపుగుల్కెడు రాజభోగములను
మమతఁ గూరెదవుగా మన్మనోవీథికా
ధగధగాయిత మాన్మథ ధ్వజంబు
పలు పలుకులేల? నీవచ్చి వలపుతోడు
వల్లమాలిన నా మనోవాంఛతోడు
వరుసగలిపెదు కామదైవతముతోడు
పొలఁతి నీతోడు పచ్చకర్పూర మనవె.

అనిన మొగమునఁ జిఱునగ వంకురింపఁ
గరము లల్లార్చి మెటికలు విఱిచినాఁడ
వలపుకాఁడుబ్బి తబ్బిబ్బువడి వికార
భావవైచిత్రి మెఱయ నిప్పగిదిఁబలుకు .

నిలుపోపినం జాలుఁ దొలిమలివలపున
కడఁగిన మదన దేవుఁడు చివుర్చు
చేపట్టినంజాలుఁ జెమరుకస్తురినామ
ముంకువుగాఁ గళ లుప్పతిల్లు
మేల్పడినంజాలు మేలంపుమయివడి
లేఁత వెన్నల పుక్కిలింతలగును
పలుకరించినఁ జాలుఁ బల్లవాధరమునం
దోలాడు నమృతమ్ము జాలువాఱు
సమ్మతించినఁ జాలు "నా సామిరంగ"
అడు గడుగునందుఁ జిట్టంటు లవఘళించు
నాస లున్నవి యాఁకవంతైన పిదప
లోలలోచన! నిన్నాత్మ నోలగింతు.

తేఱి చూడు మనక్ ముఖదీప్తు లోలయ
నంటి నో వన్నెకాఁడ! ఖడ్గాదిసాధ
నోత్కరము వెలి పుట్టించుచున్న దెడసి
ముద్దుసేయు మఁటన్న సమ్మోద మందె.

వెఱ్ఱిబాగులవాని వేస మింకే మందు
నంగజోన్మాద మిట్లార్చునేమొ ?
నా చెప్పినట్టు లొనర్చినాఁడొసపరి
చిన్నె లట్టిట్లెన్నొ చేసినాఁడు

గ్రుడ్డి వెన్నెల నొప్పుకొన కున్న మండువా
తఱిపి చీఁకటి "కిట్టె" తార్చినాఁడు
నిలువెల్లఁ దడవి వెల్వెలఁ బోవుచో పిల్ల!
ఆఁడు పోడిమి మచ్చుకైన లేదె!

మాచకమ్మ వఁటే పైకిమాత్ర ముంటి
వితవు గావెందులకని చీత్కృత మొనర్చ
నపుడ వెలికిలఁ బడఁ దన్ని యడఁచి నోట
గుడ్డలం గ్రుక్కి మోఁకాటఁ గ్రుమ్మినాఁడ.

గుటగుట లాడుచున్ నుసులు కొం చరగన్నుల నీరు దేర న
క్కటిలుఁడు కేలు మోడ్చి నిదిగో బయలుబ్బిన మచ్చరిత్ర నీ
పుటమయినంచుఁ బల్కి పయిపుట్టమునన్ గుదిత్రోసి సమ్మదో
త్కటమతినై గడెల్ విఱుగఁదన్ని బయల్పడ నుద్యమించితిన్.

అంచలనిల్చి నాకయి ప్రయత్న మొనర్చు పడంతి యుత్తరీ
యాంచల మొందుకుడ్యశిఖరాగ్రమునన్ దిగఁ జార్చెనింతయుం
గాంచి గ్రహించి తత్పటముఖమ్మున వెల్వడితిన్ మఱేమి లే
దించుక తప్పిచన్న పచియించెడివే క్షణిక ప్రమాదముల్.

ఆమె మొగమింతయయ్యె నో రడఁచుకొనుచు
నౌనులే వానివేష మత్యవసరంబు
కడపఁ జొఱఁబాఱు వఱకెన్ని గడవవలెనొ?
దోర్చి తేరుగదా? తన దుస్తులన్న.

సుధన్వుఁడు
అంతపాపంబు పగవారికైన వలవ
దతనిబలె నుంటినా? "తప్పకతనితోత
మగసిపలె నుంటివని" యాకె నగిన నేను
నీవు తక్కువ దిన్న దిందేమి గలదు?

ఆ ముడిపెట్టితి నీకును
నామ విభేదమ్ము దక్క నలువగు హంగుల్
మోమున వ్రేలెడుఁబోనీ!
నా మనవిం జేసి వంగి నడునడు మింకన్.

అని హాస్యోక్తుల నేగుదెంచు మము నయ్యుద్యానసంరక్షకుల్
గని యీ యుద్యానముఁ గారుదప్పినను నిఁకన్ బచ్చిపోవున్న దీ
తనికిన్ దారువుగాఁడు వీరబలుఁ డీద్వంద్వంబు రేలచ్చి వో
సిన యాఁబోతుల మాడ్కి ద్రిమ్మరు నిసీ సిగ్గేలలేకుండెనో?

లీలాకేళికిఁ బిల్లగుజ్జముల వోలెన్ దారుచున్నారు నేఁ
డాలోకింప రిఁకేదొ? నూతన మృగంబైయుండు నియ్యామిషం
బాలుం బిడ్డలఁ జూడ కిట్లు మదనవ్యాపారముల్ సల్పు వా
రీతాల్యమ్మునఁ గ్రుంగి త్రుంగెదరుపో నిండా చ్చెమా? పా చ్చెమా?
మిండత కాణో పోణో?
పండో కలకండో? తేరఁ బంచెద రీనాఁ
డొండేమి తలఁప కేగద
రుండీలకో? యయ్యలింత కువిదల కొంటకో?

ఎచ్చటి జాగిల మబ్బా!
నిచ్చలు నడయాడు వారినే పసిపట్టన్
మ్రుచ్చులో? మండల కొఱకున్
దచ్చెడు వారో? జంతుసంతతి తేనింగన్.

దసి నీవాగక పొమ్మని
కసరుచు నిక్కని యదలిచ్చ [illegible]
ముసి ముసి నవ్వుల నూరువు
లసియాడంగ మోసవుచ్చి యదిగితి మావలన్.

చీమ చిటుకుమన్నం జీకాకు వడితిమి
అడుగు నేలమోపి నడచినామె
బెదరు చూపు లదురు హృదయమ్ము లప్పుగా
బాటంబట్టి బైటంబడితి మెట్లొ!

కొమ్మన మంత్రి గృహావర
ణమ్మెడ సొచ్చితిమొ లేదొ? నను రాజ్యశ్రీ
నిమ్ములకుం దోడి తెచ్చుచుం
గొమ్మన సతి విషయ మూడుకొన వాక్రుచ్చెన్.

తోడన రాజ్యశ్రీ నట
వీడిచి తద్రూప వేష విభవ మెసంగన్
వీ డెడలి వచ్చి మీకొఱ
కీడ నురింబడితి నవల నీ వెఱింగినదే!

శివతాతి :--

నిన్నిచటి కంచి కొందఱ నేరుపకుల
మమ్ము దప్పింపఁబంచె నా మంత్రిమణికిఁ
దగ్గయిల్లాలు గావున నెగ్గుమండెఁ
గొమ్మ నామాత్యుఁడీ బొద్దకాటమాఁలగ .
సరికానీ! భూగృహామే
వెరవుసఁ జొఱఁ బాఱినావో! వివరింపుము సుం
దర నడుగఁ దలఁచి మఱచితి
నిరుపమ ప్రజ్ఞా విశేష నిధివి సుధన్వా!

సుధన్వుఁడు

నా మొగ మే నేమెఱుఁగుదు
శ్రీమతి కొమ్మన్నపత్ని సెప్పినదెల్లన్
కామక చేసితి నా బిడ
నూమొన గుండ్రాతిఁ దఱుగునున్ శివతాతీ!

వినుమందుఁజొచ్చిన విధ మభివర్ణింతు
నలవృద్ధు నల్లున కర్థ మొసఁగి
అసురసంధ్యకు మామకన్న మన్పుటమాన్పి
కనుచీఁకటికిఁ దేరఁబనిచి వాని
సచివునింటన్ దాఁచి సరసాన్నపాత్రమేఁ
గైకొని ముదుసరి కడకు నేగి
పురుగుముట్టిన దల్లుఁ డొరగినాఁడని బొంకి
తన్నించుకించు కోదార్చి తేర్చి

మఱలి వచ్చువేళ సురిఁగి బుయ్యారమం
దొక్క మాఱుమూల నొదిగియుంటి
నవలఁ బూసగ్రుచ్చినట్లంత వినిచితి
నద్భుతావహమ్ము లచటి కథలు.

వెడఁగులు రాజ్యశ్రీకై
పడిపడి వెదకింతు రామె పట్టణమం దె
య్యెడ లేదని తెలిసదిఁక
నడపెడి కథ దుఃఖభాజనం బనిపించున్.

సన్నని తలయే రొదవెన్
వెన్నునఁ జలిచెమట నొడమె వేఁకి జనించెన్
మొన్నటినుండియు నిద్దుర
కన్నోఁచను సేద దేర్చుకొని చనవలయున్.

అని కంట గట్టుడగ్గఱి
కన దాతపవహ్నికీలఁ గ్రాఁగి తెఱలు నీ
టను గ్రుంక వెఱచి నికటా
వనిఁబొల్చెడు మఱ్ఱినీడ వ్రాల్చిరి తనువుల్.

ఆతప తాప తప్త హృదయమ్ములన నూర్చు జలాశయోర్మి కా
వాత మరుత్పరంపరలు పాంథతనూరుహ ఘర్మవారి సం
ఘాత మలీమ్లుచంబు లరగన్నులు మోడ్చినవారిపై సము
ద్ధూత పటాంచలంబులయి తూఁగిన పూడల నీలినీడలన్.

అలసటఁదోఁగి మూవురు భటాగ్రణు లచ్చటి కేగుదెంచి వా
రలఁగని యబ్బురంపడి పరస్పర హాస ముఖావలోక నా
కలనఁ దదీయరూపము లెగాదిగఁజూచి శ్రమప్రసుప్తు లన్
మలుఁగులు దట్టిలేపి రనుమానపరీవృతచిత్తవృత్తులై.

లేపినతోడ నుల్కిపడిలేచి ముఖాముఖి నుగ్రకోప సం
దీపితవక్త్రులంగని యుదీర్ణవిజృంభణముల్ ఘటిల్లగాఁ
జూపొక తూపుగానలిగి చూచి సముత్థితులందు రేమయా!
ఓపిక దక్కి కూర్కు మము నూరక లేపితి రేమిగావలెన్.

అనుచుఁ దదాస్యవైఖరుల నారసి వాసనపట్టి నేర్పరుల్
గనుకఁ దదీయనామములు గ్రామము లెచ్చటికేగుచున్న దిం
దనుక నెటన్ వసించినది? తమ్మిటు లేపిన దెల్లఁ బూసగ్రు
చ్చిన క్రియనడ్గుచున్నఁ బ్రహసించుచు వారిటులందు రౌనయా?

మీ పేరూరులుముందుఁ దేల్పుఁడటుపై మేమున్న దున్నట్లుమా
''సోపల్'' చెప్పెదమన్న వీరనిరి మీచొప్పింత కన్వేషణ
వ్యాపారమ్ముగఁ దోఁచుచున్నది రహస్యం బేది యెట్లుండినన్
మీపై మాకనుమాన ముప్పతిలుచుండెన్ రండురండీడకున్.

తల పై పాగఁ దొలంచుఁ డున్నత మురస్థానమ్ము దే దేది?మీ
సలుకట్టించితి రేయఁటన్న నోహో హో?చాలున్ సమీక్షార్థముల్
నిలువెల్లన్ గమనింపనెంచితిరిగానీ మీరు కాన్పింప రెం
దులకంచున్ భటులాడఁగా నవయువాదుల్ సూపి రీవంచకుల్.

ఎవ్వారు పంపిరన్న భటు లెందులకీ వ్యాపలాపమంచు వా
క్రువ్వాఁ దొడంగి వీరు మనకుం గడుగూర్చెడు బుద్ధరాజు గా
కెవ్వారు పంతురంచు వచియించుచు నింతకు నంతుపట్ట రా
జవ్వాను లెందుఁబోయిరో? దెసల్ దెగిపాఱిరి నల్లపూసలై.

మాచను దిక్కు రాకఁ డటుమార్గముపట్టుఁడు మచ్చికై ననుఁ
జూచితి నన్న వాఁడొకఁడుచొప్పడఁ డెంతొ నికృష్ట వృత్తిమైఁ
దోఁచియుఁ దోఁపకిట్లు పలుత్రోవలు వట్టితిమంచు వీరు వా
"రాచటు" వాసి రిందలి యథార్థమమాయికు లేమెఱింగెడిన్.

కట్ట డిగ్గు సుధన్వుని గౌఁగిలించి
ప్రాఁత చుట్టాలమని శివతాతి నవ్వె
నాతఁడా నర్మగర్భవాక్యార్థ మెఱఁగి
కొంతవడి మెల్లఁగా గుసగుసలు వోయె.

స్వీకృతి

దైవ సృష్టములు ప్రపంచమున నెన్నఁటికిఁ బడి మాఱవు. కాని మానవ సృష్టములలోను శాశ్వతమైనవి కొన్ని గలవు. వానిలో మొట్టమొదటిది కావ్యసృష్టి. అట్టి కావ్యజగత్తులోఁ బ్రథమపీఠ మలంకరించిన రాజరాజాదు లజరులు నమరులునునై వన్నెకెక్కిరి. వారి యడుగుజాడల నచ్చిన నేను సప్తసంతానములలోఁ బ్రథమగణ్యమగు కృతి నందుకొన నుత్సాహపడితిని.

ఇందులకుఁగాఁ దదన్వేషణార్థము కొంతకాలము జరిగినది. అయినను నాంధ్రావనిలోఁ బేరెన్నికగన్న కవిబ్రహ్మగారి కృతి స్వీకరించు భాగ్యమబ్బినందుల కెంతో యదృష్టవంతుఁడ నని మురియుచుంటిని.

పలనాడు మా గుంటూరిమండల వీరగాథలకు గుండెకాయవంటిది. ఇందలి కథావస్తు వదే యగుటచేతను, విశేషించి క్షాత్రసంబంధి గాథయగుటచేతను మహాభారత కథల మఱపించి పచ్చిరక్తము చిప్పిలఁజేయు వస్తువగుటచేతను కథకుల ద్వారా చిననాటనుండి యీగాథ విని విని ఆ వీరదేవుల్లందు మక్కువ గలవాఁడ నగుటచేతను నిమ్మహాకృతికిఁ బతిత్వ మంగీకరించి, జన్మ సఫలత చేకూర్చుకొంటిని.

"కవిబ్రహ్మ" గారు తెలుఁగు వెలుఁగునకుఁగా నిలువెల్లను ధారవోసి కన్న యీ మహాకృతికన్యను స్వీకరించినందులకుఁ దత్కృషికిఁ బ్రతిఫలముగాఁ దగిన దోహదము చేయఁజాలకున్నను యథాశక్తి యుడుతభక్తిని నిమ్మహాకవిని సత్కరించు భాగ్యమబ్బినందుల కెంతయు ధన్యుఁడను.

మఱొక్క విషయము. ఈ వీరులు పుట్టి పెరుఁగుటచే మహోజ్జ్వలకీర్తి నార్జించిన వీరభూమిలోనే యీ కృతి మహోత్సవము జరుగుట చరిత్రాత్మకమైన విషయము. ఆంధ్రులను విజ్ఞానవసంతములార్చు నాగార్జున కొండలో నిమ్మహాకృతిని స్వీకరించి, యొక యపూర్వానుభూతికిఁ దావల మైతినని యుప్పొంగుచుంటిని.

ఆంధ్రుల చరిత్రకు సంబంధించిన యీ వీరభారతమునకు మకుటాయమానమగునీ "యలుగురాజును" స్వీకరించు సదృష్టము గలిగినందుల కెంతయు గర్వించుచుఁ దక్కుంగల భాగములను వీలైనంత త్వరలో నాంధ్రుల కందించు నవకాశము నాయురారోగ్యాదుల నీ కవీంద్రున కొసఁగ సదా భగవంతునిఁ బ్రార్థించుచున్నాఁడను.

నాగార్జునకొండ
—6—47

మేకా గన్నయ్యచౌదరి
కూచిపూడి

నా కృతులు

నాయకురాలు	౨	౦	౦
మగువ మాంచాల	౧	౦	౦
సిద్ధాశ్రమము	౧	౦	౦
ప్రేమాలోకము	౧	౦	౦
క్షేత్రలక్ష్మి	౧	౦	౦
త్రివేణి	౧	౮	౦
గాథావళి	౦	౮	౦
నీతిమంజరి	౦	౮	౦
రైతు(హరికథ)	౦	౮	౦
అలుగురాజు			
(ప్రథమభాగము)	౧	౮	౦
(ద్వితీయ భాగము)	౧	౪	౦

రాబోవుగ్రంథము
రుద్రమదేవి

పుస్తకములకు
ఏటుకూరి వేంకటనరసయ్య,
ఇ. బి. హెచ్ స్కూలు
నిడుబ్రోలు.